ప్రజాశక్తి

శనివారం 28 జూన్ 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

ప్రజా సమస్యలకు
ఒక్క మెసేజ్‌తో పరిష్కారం

- అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- మంత్రి స్వామి
- శింగరాయకొండలో అన్నా క్యాంటీన్‌కు శంకుస్థాపన

అన్నా క్యాంటీన్‌కు శంకుస్థాపన చేస్తున్న మంత్రి, కలెక్టర్

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఒక్క మెసేజ్‌తో ప్రజాసమస్యలు పరిష్కరిస్తున్నామని, ఇది మంచి ప్రభుత్వమని, ప్రజల మన్నలు పొందుతున్న ప్రభుత్వమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. శింగరాయకొండలో రూ.61 లక్షలతో నిర్మించనున్న అన్నా క్యాంటీన్ నూతన భవన నిర్మాణానికి శుక్రవారం కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియాతో కలిసి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాల వీరాంజనేయస్వామి శంకుస్థాపన గావించి.. భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు ▶ 2లో

పి-4పై యంత్రాంగం కసరత్తు

- ఇప్పటికే 74 వేల పేద కుటుంబాల గుర్తింపు
- ఆర్థికంగా చేయూత ఇచ్చే వారి కోసం అన్వేషణ

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-4 ప్రాజెక్టుపై జిల్లా యంత్రాంగం కసరత్తు చేపట్టింది. స్వర్ణాంధ్ర విజన్ సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ ఫార్ములాను తీసుకుంది. అభివృద్ధి కోసం విజన్ డాక్యుమెంట్లతో పాటు 20 వివిధ రంగాల్లో అభివృద్ధి ఎలా సాధించాలనే దానిపై యంత్రాంగం ప్రణాళికలు రూపొందించింది. అందులో భాగంగానే పేద కుటుంబాలను పైకి తీసుకురావడం కూడా ఓ ఎజెండాగా ఉంది. అయితే ఎన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినా పేదరికం మాత్రం వీడటం లేదు. సంక్షేమ పథకాల కోసమే ఎదురుచూస్తున్నారు. ఎప్పుడెప్పుడా అన్నట్లుగా ఖాతాల్లో పడే పథకాల సొమ్ము కోసం నిరీక్షిస్తున్నారు. ఇందుకు కారణం కుటుంబాల్లో ఆర్థిక వెసులుబాటు లేదు. శాశ్వత ఉపాధి లేదు. వ్యక్తులనో లేక వ్యవస్థలనో సాయం అడిగే స్థితి నుంచి కుటుంబాలు శాశ్వతంగా బయటపడాల్సి ఉంది. అప్పుడే ఆర్థికంగా కుటుంబాలు ఎదిగినట్లు.. అప్పటి వరకూ ఎన్ని చేసినా ఏం చేపట్టినా తాత్కాలికంగా తప్ప కుటుంబాల ఆర్థిక అభివృద్ధిగా పరిగణించలేం. అయితే రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా పి-4 అనే ఫార్ములా తెచ్చింది. దీని సారాంశం పేదలను సంపన్నులు ఆదుకోవడం అంటూ సిఎం చంద్రబాబు పదేపదే చెప్తారు. ఇందులో ప్రభుత్వ పాత్ర ఎంత అన్నదీ స్పష్టత ఉండాలి. ఇప్పటివరకూ ఈ ప్రాజెక్టుపై ప్రభుత్వ పెద్దలు చెప్పిన సూత్రాన్ని మరింత లోతుగా విశ్లేషిస్తే సంపన్నులు వారికి సమీపంలో ఉన్న పేదలను ఆదుకోవాలి. అంటే ఆర్థికంగా చేయూత నివ్వాలి. వారి అవసరాలు ఎంతోకొంత తీర్చేలా సాయం చేయాలి. చదువులకు ఇతోధికంగా ఆర్థిక వెసులుబాటు కల్పించడం. ఈ సిద్ధాంతం కొత్తదేమీ కాదు. సాయం అందించాలనే ఆలోచన ఉన్న కొందరు సంపన్నులు గానీ, మధ్యతరగతి వర్గాల్లో నుంచి వచ్చిన ఆదర్శవంతులు గానీ ఇప్పటికే ఏదో రూపంలో సాయాలు చేస్తున్నారు. కొందరు స్వచ్ఛంద సంస్థలు పెట్టి వారికి తోచిన రూపంలో సాయాలు అందిస్తున్నారు. సేవ అనేది ఈ పాటికే సమాజంలో వివిధ రూపాల్లో నడుస్తోంది. సేవాభావం జనంలో ఉండటానికే ఇవి ఉపయోగపడుతున్నాయే తప్ప పేదరికంలో ఉన్న వారందరినీ శాశ్వతంగా దాన్నుంచి ▶ 2లో

కలెక్టర్‌కు సమస్య వివరిస్తున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు రమాదేవి

సీమౌత్ ఆక్రమణ దుర్మార్గం

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు రమాదేవి

▶ మెయిన్ 3లో

బంగారు ఆభరణాలు

ప్రమాదానికి గురైన వాహనంలో
రూ.10 కోట్ల బంగారు ఆభరణాలు

వీగల్‌గానే రవాణా చేస్తున్నట్లు గుర్తింపు ▶ 5లో

'టిడ్కో' ఇళ్ల నిర్మాణ పనులు
15 రోజుల్లో పునఃప్రారంభం

- దీపావళి నాటికి లబ్ధిదారులకు ఇస్తాం..
- సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం సమ ప్రాధాన్యం
- రోడ్ల విస్తరణతో నష్టపోయే వారికి టిడిఆర్ బాండ్లు
- రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ వెల్లడి

సమీక్షలో పాల్గొన్న మంత్రి నారాయణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసే ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైందని, ప్రకాశం జిల్లాలో మరో 15 రోజుల్లో ఎల్ అండ్ టి సంస్థ ప్రతినిధులు నిర్మాణ పనులను చేపడతారని, దీపావళి నాటికి లబ్ధిదారులకు ఇళ్లను అందజేస్తామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ వెల్లడించారు. ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి సంబంధించిన కార్యకలాపాలపై సమీక్షించేందుకు శుక్రవారం ఆయన ఒంగోలు వచ్చారు. ప్రకాశం భవనంలో సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకష్ణ, మార్కాపురం శాసనసభ్యులు కె.నారాయణరెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, కార్పొరేషన్ కమిషనర్ వెంకటేశ్వరరావుతో కలిసి మంత్రి సమీక్షించారు. అనంతరం సంబంధిత వివరాలను పాత్రికేయుల సమావేశంలో మంత్రి వివరించారు. టిడ్కో ఇళ్లను 300, 365, 430 చదరపు అడుగుల విస్తీర్ణంలో మూడు కేటగిరీలుగా చేపట్టినట్లు తెలిపారు.. వీటిలో 365, 430 చదరపు అడుగుల ఇళ్లను ముందుగా పూర్తిచేసి దీపావళి నాటికి లబ్ధిదారులకు అందిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా మిగిలిపోయిన 85 లక్షల టన్నుల చెత్తను అక్టోబర్ రెండో తేదీ నాటికి ఫ్రీజ్ చేసేలా చర్యలు ▶ 2లో

వీరయ్య హత్యకేసులో
నిందితుల పరారీ యత్నం

కేసు నమోదు చేసిన పోలీసులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

టిడిపి నాయకుడు, మాజీ ఎంపిపి ముప్పవరపు వీరయ్య హత్య కేసులో ఇద్దరు నిందితులు పరారీకి యత్నించారు. విచారణ కోసం బయటకు తీసుకెళ్లి తిరిగి జీపులో ఎక్కిస్తున్న సమయంలో నిందితులలో ఇద్దరు ఓబిలి నాగరాజు, గోళ్ళ రిత్యేంద్ర బాబు పోలీసులను నెట్టి పారిపోయే ప్రయత్నం చేశారు. అప్రమత్తమైన పోలీసులు నిందితులను పట్టుకొని కేసు నమోదు చేసి.. పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్‌లో నమోదైన ముప్పవరపు వీరయ్య హత్య కేసులోని నిందితులు బోరగుంట్ల వినోద్ కుమార్, ఓబిలి నాగరాజు, ఆళ్ల సాంబ శివరావు గోళ్ళ రిత్యేంద్ర బాబులను దర్యాప్తు అధికారి, ఒంగోలు డిఎస్‌పి రాయపాటి శ్రీనివాసరావు గత నాలుగు రోజులుగా పోలీస్ కస్టడీకి తీసుకొని విచారించారు. వారిలో వినోద్‌కుమార్, సాంబశివరావులను విచారించే సమయంలో వారు తెలిపిన వివరాలు ప్రకారం హైదరాబాద్ వెళ్లి ముప్పా సురేష్‌ని ఇంట్లో కలిసినట్లు, ఆ సమయంలో సురేష్ కుటుంబసభ్యులు కూడా ఉన్నట్లు వారు తెలియజేశారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల కోసం తదుపరి దర్యాప్తును పోలీసులు కొనసాగిస్తున్నారు. ముప్పా సురేష్ తన వ్యాపార డైరెక్టర్ ద్వారా సుమారు లక్ష రూపాయలు ఆన్‌లైన్‌లో బదిలీ చేసినట్లు పోలీసుల విచారణలో వినోద్‌కుమార్ వెల్లడించారు. శుక్రవారం మధ్యాహ్నం ఓబిలి నాగరాజు, గోళ్ళ రిత్యేంద్ర బాబులను ఒంగోలు డిఎస్‌పి విచారణ కోసం బయటకు తీసుకెళ్లారు. ఆ సమయంలో ఓబిలి నాగరాజు తన బట్టల బ్యాగును పడవేసిన ప్రదేశం చూపిస్తానని చెప్పి లింగారెడ్డి అపార్ట్‌మెంట్ వీధి చివరిలో మంగమూరు రోడ్డు కలిపే కాల్వ వరకు తీసుకెళ్లారు. తరువాత నిందితులను జీపులో ఎక్కిస్తుండగా వారిద్దరూ పోలీసులను నెట్టి పారిపోవటానికి కొంత దూరం పరిగెత్తారు. పోలీసులు అప్రమత్తమై వారిని తిరిగి అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై గార్డ్ ఇన్‌ఛార్జి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిద్దరిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఒంగోలు డిఎస్‌పి శ్రీనివాసరావు తెలియజేశారు.

క్షయవ్యాధిని నిర్లక్ష్యం చేయొద్దు

ప్రజాశక్తి-మార్కాపురం

క్షయ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే ముప్పు వాటిల్లుతుందని, సకాలంలో వైద్యం చేయించుకుంటే క్షయ మటుమాయం అవుతుందని డాక్టర్ డి శివారెడ్డి సూచించారు. స్థానిక సబ్ జైలులో ఖైదీలకు క్షయ వ్యాధిపై అవగాహన కల్పించేందుకు టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివారెడ్డి మాట్లాడుతూ రెండు వారాలపై మించి దగ్గు, జ్వరం, ఛాతీనొప్పి, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే సమీపంలోని ప్రభుత్వ వైద్యశాలలో కళ్లె, ఇతర పరీక్షలు చేయించుకోవాలన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయితే దురలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. టిబి వ్యాధి సోకిన వారు ఆరు నుంచి తొమ్మిది నెలల కాలం ప్రభుత్వం ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ మందులు క్రమం తప్పకుండా వాడాలన్నారు. కోర్సు పూర్తయిన తరువాత వ్యాధి కూడా నయం అవుతుందన్నారు. కార్యక్రమంలో సబ్‌జైలు సూపరింటెండెంట్ దుర్గా శ్రీనివాస్, జిల్లా పిపిఎం కోటేశ్వరరావు, ఎంపిహెచ్ఇఓఎస్ చలపతిరావు, టిబి విభాగం సిబ్బంది పి గోవిందరాజులు, పొందుగుల లక్ష్మిరెడ్డి, ప్రత్యూష, మంత్రూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ శివారెడ్డి

పి-4పై యంత్రాంగం కసరత్తు

(మొదటిపేజీ తరువాయి)

బయటపడేలా చేయడం లేదు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న పి-4 ఫార్ములా అమలు ఎంతమేరకు సఫలీకృతమవుతుందో చూడాలి. ఎందుకంటే ఇప్పటికే దాన్ని ప్రారంభించారు. మార్గదర్శుల కోసం అన్వేషణ జరుగుతోంది. జిల్లాలో పి-4 ప్రాజెక్టు కింద 74 వేల పేద కుటుంబాలను గుర్తించారు. వీరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు దాతల నుంచి సాయం కీలకమని యంత్రాంగం భావిస్తోంది. ఇన్ని కుటుంబాలను ఏదో ఒక రూపంలో ఆదుకోవాలి. ఎంతమేరకు ఇది సాధ్యమన్నది ఆచరణలో తేలాల్సి ఉంది. యంత్రాంగం ఇప్పటికే కసరత్తు చేపట్టింది. సాయం అందించే వర్గాలపై దృష్టి సారించారు. ప్రస్తుతానికి గ్రానైట్ రంగం ఒక్కటే జిల్లాలో ఆదాయవనరుగా ఉంది. ఇప్పుడు ఆ వర్గాలపైనే ఆశలు పెట్టుకున్నారు. అయితే ఈ ఫార్ములాలో దాతలు సాయం చేయాలనే ఎజండానే ప్రధానంగా తీసుకుంటే ముందుకు రావడం కష్టమని భావిస్తున్నారు. సంపన్నులు పేదలకు భరోసాగా ఉండాలనే ఆలోచన ఉన్నా చాలా వరకూ మేలు జరుగుతుందని అధికారులు భావిస్తున్నారు. ఫలానా కుటుంబానికి నేనున్నాననే ధీమా కల్పించాలి. వారి అవసరాలను గుర్తించి వారికి చేదోడు వాదోడుగా ఉండాలి. ఇంకా చెప్పాలంటే పేద కుటుంబాలకు కేర్‌టేకర్‌గా ఒకరు దొరికితేనే ఈ పి-4 ఫార్ములా సక్సెస్ అవుతుంది. ఇది ఎంతమేరకు సాధ్యమన్నదే చూడాలి. ఇప్పటివరకూ ప్రజలపై వివిధ రూపాల్లో పన్నులు వేస్తే వచ్చే ఆదాయాలతోనే అభివృద్ధి, సంక్షేమ ఎజెండాలు నడుస్తున్నాయి. సంపన్నులపై ఎక్కువ పన్నులు వేయాలని వామపక్షపార్టీలు ఎప్పటినుంచో కోరుతున్నాయి. అది జరగడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పన్నులు అందరిపైనా వేస్తున్నాయి. విద్యుత్, ఇంటి పన్నులు వంటి భారాలు ఇప్పుడు పేదలపైనే ఎక్కువగా పడుతున్నాయి. జీఎస్టీ ప్రతి ఒక్కరూ కడుతున్నారు. పేద, ధనిక అనే తేడా లేదు. అవన్నీ ఎటు పోతున్నాయన్నదే ప్రశ్నార్ధకంగా మారింది. ఏదేమైనా పి-4 ప్రాజెక్టును విజయవంతంగా అమలు చేసేందుకు జిల్లా యంత్రాంగం తీవ్ర కసరత్తు చేస్తోంది.

15 రోజుల్లో పున:ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

చేపట్టామన్నారు. ఇప్పటికే 40 లక్షల టన్నుల చెత్తను ఫ్రీజ్ చేసినట్లు తెలిపారు. నాలుగేళ్లలో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి కొళాయి ద్వారా రక్షిత మంచినీటిని సరఫరా చేస్తామన్నారు. బోర్లు నుండి కాకుండా నదుల వంటి ఉపరితల నీటి వనరుల నుంచి సరఫరా చేస్తామన్నారు. ఈ దిశగా టెండర్లు పిలిచినట్లు మంత్రి తెలిపారు. మున్సిపాలిటీలలో తాగునీటితో పాటు పారిశుధ్యం, రోడ్లు, డ్రైనేజీలు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఒంగోలులో రోడ్డు విస్తరణతో నష్టపోయే వారికి టిడిఆర్ బాండ్స్ ఇస్తామని ప్రకటించారు.

సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ అపార అనుభవంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గాడిలో పెడుతున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. ప్రజల సంక్షేమానికీ, అభివద్ధికీ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అధికారం చేపట్టిన వెంటనే హామీల అమలుపై దృష్టి పెట్టామన్నారు. సంక్షేమ పెన్షన్లు, మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం వంటి పథకాలను ఇప్పటికే అమలు చేశామని మంత్రి వివరించారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కూడా కల్పిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించినట్లు గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ రైతులకు ఆర్థిక సహాయం చేయటానికి చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను పున్నప్రారంభించామని, వీటిలో రెండు లక్షలా 25 వేల మంది భోజనం తింటున్నట్లు మంత్రి తెలిపారు. ఈ దష్ట్యా గ్రామీణ ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయబోతున్నట్లు వివరించారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసకొచ్చి హామీ ఇచ్చినట్లుగా 20 లక్షల ఉద్యోగాలు కల్పించడానికి కట్టుబడి ఉన్నామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. సమీక్ష సమావేశంలో అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు పాల్గొన్నారు.

2న మండల సమావేశం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండల సర్వసభ్య సమావేశం జులై 2వ తేదీ ఉదయం 10 గంటలకు యర్రగొండపాలెం పట్టణంలోని మండల పరిషత్ సమావేశపు భవనం నందు ఎంపిపి దొంతా కిరణ్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బండారు శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జరుగనున్న మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని ఆయన తెలిపారు.

ప్రజా సమస్యలకు.. ఒక్క మెసేజ్‌తో పరిష్కారం

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. 2014-19 లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దష్టిలో పెట్టుకొని అన్నా క్యాంటీన్లను ప్రారంభించగా, గత ప్రభుత్వం వాటిని మూసివేయడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించి రూ.5కే పేదల ఆకలి తీర్చుతున్నామన్నారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు వున్నా తల్లికి వందనం ఇస్తున్నామన్నారు. దీపం పథకం-2ను, పింఛన్ల పెంపు వంటి కార్యక్రమాలను అమలు చేస్తూ.. పేదల సంక్షేమ ప్రభుత్వంగా పనిచేస్తోందన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పనిలో నాణ్యత, పారదర్శకతతో పనిచేస్తోందన్నారు.

సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై ప్రజల నుండి ప్రజాస్పందన తీసుకొని సంక్షేమం, అభివద్ధిని ముందుకు తీసుకెళ్లడం జరుగుతోందన్నారు. శింగరాయకొండలో శంకుస్థాపన చేసుకున్న అన్నా క్యాంటీన్‌ను అక్టోబర్ 2 నాటికి పూర్తి చేసి.. ప్రారంభించుకునేలా నిర్మాణ పనులను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఇంటి వద్దకే రేషన్ అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి ముందు నిర్మాణం చేపడుతున్న ఈ అన్నా క్యాంటీన్ ఎంతోమంది పేదలకు ఉపయోగపడుతోందన్నారు. ఈ ప్రాంతంలో పూర్తిస్థాయిలో అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. కందుకూరు రోడ్డు ప్రాంతంలోని చాపల మార్కెట్ పరిసర ప్రాంతాల్లో కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు కూడా రంగం సిద్ధం చేస్తున్నామన్నారు. అక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా మరుగుదొడ్ల నిర్మాణం కూడా చేపట్టాలని సూచించామన్నారు. అభివద్ధి, సంక్షేమ పథకాలతో ఈ ప్రభుత్వం ముందుకు పోతుందని ఈ సందర్భంగా వివరించారు. కందుకూరు రోడ్డు వద్ద ఉన్న ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌ను పరిశీలించారు. గతంలో జాతీయ రహదారి అధికారులు ఇక్కడ ఉండే వాళ్లని దీనిని ప్రభుత్వం తీసుకొని ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌ను స్వాధీనం చేసుకుంటే ఈ ప్రాంతంలో ఎంతోమందికి అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ దష్టికి మంత్రి తీసుకువెళ్లగా దీనిపై నిర్ణయం త్వరలోనే తీసుకుంటామని వివరించారు. అనంతరం కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ శింగరాయకొండలో రూ.61 లక్షలతో నిర్మించుకుంటున్న అన్నా క్యాంటీన్ నిర్మాణానికి కృషి చేసిన మంత్రి స్వామికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ రానున్న మూడు నెలల్లో ఈ అన్నా క్యాంటీన్ నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ అన్నా క్యాంటీన్ ఏర్పాటు వల్ల ఈ ప్రాంత పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగంగా ఉంటుందన్నారు. అనంతరం ఎస్‌సి బాలుర వసతి గహాన్ని సందర్శించి.. జరుగుతున్న ఆధునీకరణ పనులను మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలసి పరిశీలించారు. ఆధునీకరణ పనులు త్వరితగతిన, నాణ్యతతో పనులను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హాస్టల్ నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమాల్లో ఒంగోలు ఆర్‌డిఓ లక్ష్మి ప్రసన్న, పబ్లిక్ హెల్త్ ఇఇ శ్రీనివాస సంజయ్, సాంఘిక సంక్షేమశాఖ డిడి శ్రీలక్ష్మానాయక్, మండల పరిషత్ అభివద్ధి అధికారి డి.జయమణి తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E. P. No:18/2010
IN
O.S. No: 9/1982

గాలం వెంకటేశ్వర్లు (డైడ్) & వగైరా .. D.H.Rs
And
కొప్పరపు రామబ్రహ్మానందరావు (డైడ్) & వగైరా .... J.D.Rs

JDR No- 30
To
కూలి రాజేశ్వరి D/o లేటు చినబాబు
వైదన గ్రామం మరియు బల్లికురవ మండలం,
బాపట్ల జిల్లా.

నోటీసు

పై నంబరున డిక్రీ హొల్డర్లు, జడ్జిమెంట్ డేటార్స్‌పై తాముపొందిన స్పెసిఫిక్ పెర్ఫార్మెన్స్ డిక్రీని బట్టి రిజిస్టర్ విక్రయ పత్రము వ్రాయించి ఇప్పించ వలసినదిగా కోరుచూ పై నంబరున E.P దాఖలు చేసినందున సదరు విషయమై నీకు ఏవైనా ఆక్షేపణలు ఉన్న ఎడల పైకోర్టు వారి ఎదుట తే:02-07-2025 దిన ఉదయం 10.30గంటలకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడునని తెలుసుకొనేది.

వాయిదా తేది : 02-07-2025

// కోర్టు వారి అనుమతితో //

అద్దంకి
తేది:28-06-2025

ఇట్లు
పంచాగ్నుల రమేష్
డి.హెచ్.ఆర్స్ తరపున న్యాయవాది
అద్దంకి.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) తెనాలి వారి కోర్టులో

ఐ.ఎ. నెం. 2519/2024 ఓ.యస్. నెం. 431/2023

బిట్వీన్ :
నన్నపనేని అనిల్‌కుమార్ ... పిటీషనర్ / ప్లెయింటిఫ్
వర్సెస్
1) కన్నెగంటి శివపార్వతి
2) కన్నెగంటి శ్రీనివాస్ ... రెస్పాండెంట్లు/ డిఫెండెంట్లు
డి2 : కన్నెగంటి శ్రీనివాస్, తండ్రి: లేట్ అప్పారావు, వయస్సు 37 సం॥లు, హిందు, వ్యవసాయం, అమృతలూరు గ్రామం, మరియు మండలం, బాపట్లజిల్లా, తెనాలి PJCJ

పైన పేర్కొన్న దావాలో పిటీషనరు ఫైనల్ డిక్రీ కొరకు అప్లికేషన్ దాఖలు చేసియున్నారు. ఈ విషయంపై శ్రీ కోర్టువారు మీకు ఎన్నిసార్లు నోటీసు పంపినను కావాలని తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. గౌ॥ కోర్టువారు పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసులు పంపమని ది. 28-6-2025న ఆదేశించి యున్నారు. కావున ది. 28-7-2025న పైన పేర్కొన్న న్యాయ స్థానంలో వ్యక్తిగతంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై మీఆక్షేపణలు తెలియజేసుకొన వలసినదిగా తెలియజేయటమైనది. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియ జేయటమైది.

(శ్రీ కోర్టువారి ఆదేశములతో)

ఇట్లు
నన్నపనేని మాధవరావు,
పిటీషనరు తరపు న్యాయవాది,
తెనాలి. సెల్: 9493244873

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినవి.

ప్రకాశం జిల్లా, పొదిలి మండలం,పొదిలి గ్రామకాపురస్తులు, తూర్పుపాలెంకు చెందిన మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం, తండ్రి గులాం మహబూబ్ కు చెందిన ఒరిజినల్ రిజిస్టర్ దస్తావేజులు (ధ్రువ పత్రములు) పోయినవి. నాకు చెందిన ఒరిజినల్ రిజిస్టర్ దస్తావేజు నెంబర్: 565/1988, తేది:16-08-1988గల ఈ ధ్రువ పత్రములు 2025, జూన్ నెల,22వ తేదీన పొదిలిలో జిరాక్స్ కాపీల కొరకు బస్టాండ్ వైపు వెళ్తుండగా మార్గమధ్యంలో పోయినవి. ఈడాక్యుమెంట్స్ దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం, తండ్రి గులాం మహబూబ్, తూర్పు పాలెం, పొదిలి గ్రామం, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా. Cell:9490008228

శ్రీయుత ప్రకాశం జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్ట్, ఒంగోలు

OS No.1387/2022

మేడికొండ లలిత ......వాది
వర్సెస్
తాళ్ళూరి పుష్ప 35మంది తదితరులు..ప్రతివాదులు

To
D22)
బుర్రి అంజయ్య తండ్రి కోటయ్య 50 సం
ఎస్.సి కాలనీ,చిలకపాడు గ్రామం,
సంతనూతలపాడు (మం), పిన్:523225
ప్రకాశం జిల్లా.

నోటీసు

కోర్టువారి ఉత్తర్వుల మేరకు తెలియజేయునది ఏమనగా పైదావాలో మీకు కోర్టు నోటీసులు పంపినా మీకు చేరనందువలన మీకు ఈపేపర్ ప్రకటన ద్వారా నోటీసు జారీచేయడమైనది. పైనెంబర్ కేసులో తేదీ 02-07-2025న మీ హాజరు కొరకు వాయిదా ఉన్నది. కావున ఆరోజు ఉదయం 10:30ని.లకు మీరు స్వయంగా కానీ లాయర్ ద్వారా కానీ హాజరై మీ అభ్యంతరములు తెలుపుకొన వలెను. లేని యెడల కోర్టు వారు మీ పరోక్షములో తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.

// కోర్టు ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ : 02-07-2025

ఇట్లు
బొజ్జా సురేంద్ర చక్రవర్తి
షేక్ ఉస్మాన్ సాహెబ్
వాది తరపు న్యాయవాదులు
ఒంగోలు, ప్రకాశం జిల్లా

మహారాజ శ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు లో

I.A.No.128/2025,
I.A.No.129/2025,
I.A.No.131/2025,
I.A.No.132/2025,
I.A.No.134/2025,
I.A.No.135/2025,
I.A.No.136/2025
In
O.S.No. 231/2017

బోయపాటి చిన్న వెలుగొండయ్య ...వాది
వర్సెస్
సిరిమల్ల అంకమ్మ మరియు వగైరాలు ...ప్రతివాదులు

To,
R8) గంగినేని సుప్రజ,
భర్త కొండలు, తండ్రి Late.సుబ్బారావు
R/o. గోగినేనిపాలెం గ్రామం,
పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావా తేది :01-07-2025 దిన మీ నోటీసు కొరకు ఉన్నది. కావున పై నెంబర్ దావా యందు మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల తేది:01-07-2025న ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేక లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనిచొ మీ పరోక్షమును తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తరువులు మేరకు //

తేది : 27-06-2025.
వాయిదా తేది :01-07-2025. ఇట్లు.

వరికూటి నాగరాజు, B.Com., B.L
వాది తరుపున అడ్వొకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ నెంబర్: 8985563337
9440140498.

యుటిఎఫ్ బలోపేతానికి కృషి చేయాలి

ప్రజాశక్తి - దర్శి

ప్రతి కార్యకర్త యుటిఎఫ్ బలపేతానికి కృషి చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి మీనిగ శ్రీను తెలిపారు. స్థానిక కార్యాలయంలో యుటిఎఫ్ మండల కార్యవర్గ సమావేశం యుటిఎఫ్ అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. తొలుత దర్శి డివిజన్ స్థాయికు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు యుటిఎఫ్ పక్షాన అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మీనిగ శ్రీను మాట్లాడుతూ మాన్యువల్ కౌన్సిలింగ్ సాధించటంలో యుటిఎఫ్ కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. మాన్యువల్ కౌన్సిలింగ్ వల్ల అనేక మంది ఉపాధ్యాయులకు మేలు జరిగిందన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు, కార్యకర్త యుటిఎఫ్ బలోపేతానికి కషి చేయాలన్నారు. ప్రభత్వ బడిని కాపాడుకుద్దామన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించ ఎకోవాలన్నారు. హక్కులతో పాటు బాధ్యతలను కూడా పంచుకుందామని ప్రతి యుటిఎఫ్ కార్యకర్తను కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సహాధ్యక్షులు ఎ.రామారావు, ప్రధాన కార్యదర్శి పి.ఖాసిం, గౌరవాధ్యక్షుడు ఎం.యలమందారెడ్డి, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ జి.విజయ్‌కుమార్, కె.రామారావు, జిల్లా కౌన్సిలర్ చెంచయ్య, సీనియర్ నాయకులు రామిరెడ్డి, కార్యదర్శులు విజయ్‌భాస్కర్, నరసింహారావు, తిరుపతిరెడ్డి, రోశయ్య, టి.రాజశేఖర్, ఆడిట్ కమిటీ సభ్యుడు రాచమల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

గుండెపోటుతో మృతిచెందిన లాజర్

గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఉపాధి పనులకు వెళ్లి కూలీ గుండెపోటుతో మృతిచెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని పాకల గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. పాకల గ్రామానికి రేణుమాల లాజర్ (62) రోజులాగే ఉపాధి పనులకు వెళ్లాడు. పనులు నిర్వహిస్తున్న సమయంలో గుండెపోటు వచ్చింది. దీంతో అప్రమత్తమైన తోటి కూలీలు లాజర్‌ను వైద్యశాలకు తరలించేందుకు ప్రయత్నించారు. అప్పటికే ఆయన మృతిచెందాడు. ఈ విషయం గురించిఒ తెలుసుకున్న ఎంపిడిఒ డి.జయమణి, ఎపిఒ సుభాషిణి లాజర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. జరిగిన విషయం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు.

జిల్లాపరిషత్ హైస్కూల్‌లో తనిఖీ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండల పరిధిలోని మాచవరం గ్రామంలో సర్వేపల్లి రాధాకష్ణ విద్యామిత్ర రాష్ట్ర పరిశీలకుడు పి.రమేష్ శుక్రవారం పర్యటించారు ఈ సందర్భంగా జిల్లాపరిషత్ హైస్కూల్‌లో తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం అందచేసిన విద్యామిత్ర కిట్లను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చ టించారు. తల్లిదండ్రుల సమావేశాలకు విద్యార్థులు తమ తల్లిదండ్రులను తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు శివరామ్ ప్రసాదు, పీడీ సురేష్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణను ప్రారంభిస్తున్న నాయకులు

ఉచిత కుట్టు శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-దర్శి

నైపుణ్యాబివృద్ధి మరియు ఔత్సాహిక మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనశిక్షణ సంస్థాన్ సారధ్యంలో దర్శి మండలం పోతవరం పంచాయతీ పరిధిలోని తిమ్మాయిపాలెం ఎస్‌సి,ఎస్‌టి కాలనీల మహిళలకు టైలరింగ్ శిక్షణను శుక్రవారం ప్రారంభించారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ సౌజన్యంతో జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో టైలరింగ్ శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ ఎల్. కృష్ణమూర్తి మాట్లాడుతూ ఆధునిక కాలంలో మహిళలు తప్పకుండా ఏదో ఒక వత్తిని ఎంచుకొని శిక్షణ పొంది తద్వారా స్వయం ఉపాధి పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ కో-ఆర్డినేటర్ గుంటూరు నాగమణి, జన శిక్షణ సంస్థాన్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.శ్యామ్‌సునీల్, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఎం.హేమలత, డిబిఆర్‌సి రీజినల్ కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, ఎంపిటిసి సుబ్బులమ్మ తదితరులు పాల్గొన్నారు.

కౌలు కార్డులు తీసుకోవాలి

ప్రజాశక్తి-టంగుటూరు

కౌలు రైతులందరూ కౌలు కార్డు తీసుకోవాలని ఎఒ కాశీ విశ్వనాథ్ తెలిపారు. జరుగుమల్లి మండలం నందనవనం, నందనవనం వారి కండ్రిక గ్రామాల రైతులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ భూసార పరీక్షల వల్ల రైతులకు కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. కౌలు కార్డు వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలిపారు. సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు అందజేస్తున్నట్లు తెలిపారు. విత్తనాలు కావాల్సిన రైతులు ఆర్‌బికెల్లో సంప్రదించాలన్నారు. అనంతరం రైతులకు భూసార పరీక్షా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీతాలు ఇప్పించాలని వేడుకోలు

ప్రజాశక్తి-తాళ్ళూరు

బకాయి వేతనాలు చెల్లించాలని మండల పరిధిలోని బొద్దికూరపాడు పంచాయతీ పారిశుధ్య కార్మికులు చీమలదిన్నె నారాయణ, కొప్పుల వెంకటయ్య, లక్ష్మి నరసింహం, బండి యల్లమంద అధికారులకు విజ్ఞప్తి చేశారు. గ్రామ పరిశుభ్రత, ప్రజారోగ్యం, పర్యావరణం పరిరక్షణ ధ్యేయంగా పని చేస్తున్న తమకు ప్రతినెలా జీతం వస్తేనే పూట గడవదని తెలిపారు. గత 12 నెలలు నుంచి జీతాలు ఇవ్వలేదని తెలిపారు. దీంతో పూట గడవక ఇక్కట్లకు గురవుతున్నట్లుతెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బకాయి వేతనాలు చెల్లించాలని కోరారు.

మహిళా సర్పంచులకు శిక్షణ

ప్రజాశక్తి- కనిగిరి

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ప్రభాకర్ శర్మ ఆధ్వర్యంలో మహిళా సర్పంచులకు శుక్రవారం శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి కె.శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ శిక్షణా తరగతులలో సిఎస్‌పురం, వెలిగండ్ల, పామూరు హనుమంతుని పాడు, మర్రిపూడి మండలాలకు చెందిన మహిళా సర్పంచులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఎంఒటిగా పొన్నలూరు ఎంపిడిఒ సుజాత వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమర్ధవంతంగా మహిళా సర్పంచులు రాణించి గ్రామాల అభివద్ధికి పాటుపడాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం ముందుకు సాగితే గ్రామాలు అభివృద్ధి బాటన పయనిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శిక్షణకు హాజరైన మహిళా సర్పంచులు

రహదారిపై మురునీరు పరిశీలన

ప్రజాశక్తి-కొండపి

కొండపి పంచాయతీ పరిధిలోని కట్టావారిపాలెం గ్రామంలోని ఆర్అండ్ బి రోడ్డుపై నిలిచిన మురుగునీటిని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామంలో సైడు డ్రైనీజి కాలువలు లేని కారణంగా నివాస గృహాల నుంచి వచ్చే మురుగునీరు బయటకు వెళ్లే వీలులేక రోడ్డుపైనే నిలుస్తున్నట్లు గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మురుగునీటితో అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. దీంతో స్పందించిన మంత్రి మురుగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

ముగురునీటిని పరిశీలిస్తున్న మంత్రి స్వామి

పిఎసిఎస్ సభ్యులకు ఎఫ్‌పిఒపై శిక్షణ

ప్రజాశక్తి-దర్శి

స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం వేదికగా కెవికె కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ జి.రమేష్ ఆధ్యర్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని గుర్తించబడిన 29 పిఎసిఎస్ సభ్యులకు ఎఫ్‌పిఒపై శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆప్కాబ్ ఎజిఎం సిహెచ్.ప్రదీప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎఫ్‌పిఒల యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. కెవికె కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ జి.రమేష్ మాట్లాడుతూ ఎఫ్‌పిఒలకు కేంద్ర మరియు నాబార్డ్ బ్యాంకు ద్వారా లభించే ప్రయోజనాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గృహ విజ్ఞాన నిపుణులు టి.మానస, భానుప్రకాష్, డిపిడిఎం హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపికి దేవకి వెంకటేశ్వర్లు రాజీనామా

ప్రజాశక్తి- కనిగిరి

జాతీయ వాసవీ సత్ర సముదాయాల అధ్యక్షుడు, వైసిపి రాష్ట్ర నాయకుడు దేవకి వెంకటేశ్వర్లు వైసిపి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు శుక్రవారం ప్రకటించారు. కనిగిరి పట్టణంలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తన రాజీనామా ప్రకటనను విడుదల చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న వాసవీ సత్ర సముదాయాల నిర్వహణ బాధ్యతలను పూర్తిస్థాయిలో నిర్వహించే క్రమంలో వైసిపి పార్టీకి సంబంధించిన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్న లేకపోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో పార్టీ కార్యక్రమాలకు సమయం కేటాయించలేని కారణంగా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన రాజీనామా పత్రాన్ని వైసిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణకు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.



రాజీనామా పత్రం చూపుతున్న దేవకి

ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

ప్రజాశక్తి- సిఎస్‌పురంరూరల్

ఉపాధ్యాయులు విద్యార్థులతో తల్లిదండ్రులతో మాట్లాడి బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలలోనే చేర్పించేలా కషి చేయాలని ఎంపిడిఒ ఎల్. బ్రహ్మయ్య తెలిపారు. స్థానిక ఎస్‌సి కాలనీ. ఉప్పలపాడు గ్రామంలోని మోడల్ ప్రైమరీ పాఠశాలలను శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు బంగారు బాల్యం ప్రత్యేక కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగా ఆయా పాఠశాలల పరిధిలో ఆధార్ కార్డు, డేట్ అఫ్ బర్త్ తదితర సర్టిఫికెట్లు లేని 25 మంది చిన్నారులను గుర్తించినట్లు తెలిపారు. వారందరికీ వారం రోజులలోపు ఆధార్ కార్డు, డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్లు ఇప్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆంథోనీ, షేక్ నాయబ్ రసూల్, ఇఒఆర్‌డి వెంకట రమణయ్య, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానంద రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-సిఎస్.పురం

సిఎస్‌పురం మండలం చెర్లోపల్లి పంచాయతీలోని చెర్లోపల్లి, ఏకనాపురం, తుమ్మకుంట గ్రామాల్లో త్రాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు టిడిపి మండల అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు తెలిపారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ మోహన్‌రావు, సర్పంచి కామనబోయిన వెంకటస్వామి, రమణమ్మతో కలిసి పంచాయతీలో నీటి సమస్య ఉన్న ప్రాంతాలను ఆయన పరిశీలించారు. గ్రామాల్లో అదనపు పైపులైను, బోరు, మోటార్ల రిపేర్లను పరిశీలించినట్లు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటిన్ పరిశీలిస్తున్న కమిషనర్ రవీంద్ర

వేడి ఆహార పదార్థాలు వడ్డించాలి

ప్రజాశక్తి - అద్దంకి

అన్నా క్యాంటీన్‌కు భోజనం కోసం వచ్చిన వారికి వేడివేడి ఆహార పదార్థాలు అందించాలని కమిషనర్ బి రవీంద్ర సూచించారు. స్థానిక ఎన్ఎస్పి కార్యాలయ సమీపంలోని అన్నా క్యాంటీన్‌ను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాంటీన్ చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని అక్కడ సిబ్బందికి సూచించారు. పేదలు ఎంతమంది భోజనానికి వచ్చిన అందించాలని అన్నారు. రికార్డులను పరిశీలించారు. పరిశుభ్రమైన శుద్ధ జలాలు అందించాలని తెలిపారు. పేదలకు అన్నా క్యాంటీన్ వరం లాగా ఉపయోగ పడుతుందని అన్నారు. ఆయన వెంట పురపాలక సంఘ సిబ్బంది ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ వీరబ్రహ్మం

స్కాన్ సెంటర్లు నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి - బాపట్ల

స్కాన్ సెంటర్ల నిర్వాహకులు పిసిపి ఎన్‌డిటి నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని డాక్టర్ వీరబ్రహ్మం హెచ్చరించారు. స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎస్ వెంకటరత్నం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అథారిటీ కమిటీ సమావేశంలో అయన మాట్లాడారు. స్కానింగ్ సెంటర్లు ప్రతి ఐదేళ్ళకు ఒకసారి లైసెన్స్ రెన్యువల్ చేయించాలని అన్నారు. ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎంలు ఆడపిల్లల ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందు ఉండే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించి ప్రతి ఆడపిల్లను చదివించే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. సమావేశంలో లలిత రాజేశ్వరి, ఎన్జీఒ ప్రసాదరావు, డిప్యూటీ డెమో బి మరియమ్మ, హెచ్ఈ అరుణ పాల్గొన్నారు.

ఎడిఎ ఎఫ్రాయంను సత్కరిస్తున్న కార్యాలయ సిబ్బంది

బాధ్యతలు స్వీకరించిన ఎడిఎలు

ప్రజాశక్తి - అద్దంకి

సహాయ వ్యవసాయ సంచాలకులుగా డి ఎఫ్రాయం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఒంగోలు ఏడిగా పని చేస్తూ బదిలీపై ఆయన అద్దంకి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న కె ధనరాజ్ బదిలీపై బాపట్ల ఎడిఎగా వెళ్లారు. బాధ్యతలు స్వీకరించిన ఎడిఎ ఎఫ్రాయంకు అద్దంకి, కొరిశపాడు వ్యవసాయ అధికారులు కొర్రపాటి వెంకటకృష్ణ, ఎస్ రామ్మోహనరెడ్డి, ఇతర సిబ్ంది అభినందనలు తెలిపారు.

బాపట్ల : వ్యవసాయ శాఖ ఎడిఎగా ధనరాజ్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. అద్దంకి ఎడిఎగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన బదిలీపై వచ్చారు. ఇక్కడ ఎడిఎగా పనిచేస్తున్న లక్ష్మి రేపల్లెకు బదిలీ అయ్యారు.

బాపట్ల ఎడిఎ ధనరాజ్

నిరుపేద ఎస్టీలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - బాపట్ల

మండలంలోని అడవి పంచాయతీ సూర్య లంకలో గత 40ఏళ్ళుగా జీవనం సాగిస్తున్న 20 పేద ట్రైబల్ కుటుంబాలకు నివేశన స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ సిపిఎం నాయకులు టి కృష్ణ మోహన్, కె శరత్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన గిరిజనుల ప్రజా పరిష్కార వేదికలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్, శరత్ మాట్లాడుతూ యాచక వృత్తి చేసుకుంటూ ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించుకుని కొందరు, సముద్రం వెంట చేపల వేట చేసుకుంటూ ఈ కుటుంబాల ప్రజలు జీవనం సాగి స్తున్నారని అన్నారు. ప్రభుత్వాలు, అధికారులు మారిన నేటికీ వీరికి నివాస స్థలాలు ఇవ్వలేదని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి అనేక పర్యాయాలు అర్జీలు అందించినప్పటికీ నివాస స్థలాలకు వీరు నోచుకోని

కలెక్టరేట్‌లో అర్జీ అందిస్తున్న సిపిఎం నాయకులు టి కృష్ణమోహన్

పరి స్థితి ఉందని అన్నారు. గత ప్రభుత్వం సూర్యలంక అభి వృద్ధి పేరుతో వీరు ఉంటున్న స్థలంలోని గుడిసెలు తొల గించి మరొక చోట నివేశన స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చి నప్పటికీ స్థలాలు చూపించిన దాఖలాలు లేవని అన్నారు. పర్యాటక శాఖకు అభివృద్ధి పేరుతో 27 ఎకరాల భూమి ఇచ్చిన ప్రభుత్వం ఆ స్థలాల్లో తొలగించిన పేదల కు మాత్రం నివాసాలు కల్పించకపోవడం దుర్మార్గ మని అన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గిరిజన సమస్యల పరిష్కార వేదికలో గిరిజ నుల సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. తక్షణమే ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అయితే సూర్యలంకలోని సర్వే నెంబర్ 547లో 2.50ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని అన్నారు. ఆ భూమి ప్రస్తుతం కొందరు వ్యక్తుల చేతుల్లో ఆక్రమణకు గురికాగా మరి కొంత భూమి పత్రిక విలేకరులమని చెప్పుకుంటూ స్థానికులు, అధికారుల ను బెదిరించి ఆక్రమించుకున్నారని తెలిపారు. మిగులు భూమిని నిజమైన పేదలైన ఎస్సీ, ఎస్టీలకు నివేశన స్థలాల పట్టాలు ఇవ్వాలని అధికారులను కోరినట్లు తెలిపారు.

9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - రేపల్లె

రవాణారంగ రక్షణ కోసం, డ్రైవర్స్ సంక్షేమ బోర్డు సాధన కోసం జూలై 9న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా వాహన డ్రైవర్స్ టైర్ బంద్ పాటించాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ ఫెడరేషన్ (సిఐటియు) నాయకులు ముజఫర్ అహమ్మద్ కోరారు. దేశవ్యాప్తంగా జూలై 9న కార్మికవర్గ సమ్మెలో భాగంగా జూనియర్ కాలేజ్ ఎదురు వినాయక సుమో స్టాండులో వాహన డ్రైవర్స్, ఓనర్స్‌తో సన్నాహక సమావేశం శుక్రవారం నిర్వహించారు. దేశ వ్యాప్తంగా 2019 మోటార్ వెహికల్ ఏమెండ్మెంట్ యాక్ట్ ప్రకారం ప్రమాదాలు జరిగితే డ్రైవర్స్ కారణం అంటు నూతన న్యాయ చట్టాలు ప్రకారం జైలు శిక్షలు, రూ.లక్షల జరిమానాలు వేస్తున్నారని అన్నారు. రోజువారి పెద్ద ఎత్తున నిత్యావసర ధరలు పెరుగుతున్న నేపథ్యంలో కుటుంబాలు గడవడం ఇబ్బందిగా మారుతుందని, దీనికి తోడు వాహనాలపై వివిధ రకాల పన్నుల పేరుతో రూ.లక్షలు వసూలు చేయడం బాధాకరమని అన్నారు. ఇతర దేశాల కంపెనీలైన ర్యాపిడో, ఓల్వో వంటి ఆన్లైన్ రవాణా వల్ల అనేక మంది డ్రైవర్లు రోడ్డున పడుతున్నారని అన్నారు. వాటిని రాష్ట్రంలో అనుమతించ

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్

రాదని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 50 లక్షల మందిపైగా ఉన్న డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రభుత్వాలు పూనుకోవటం లేదని అన్నారు. కేరళ తరహాలో డ్రైవర్ల భద్రతకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. వాహన డ్రైవర్స్ ఆరోగ్యం, పిల్లల చదువులు, ప్రమాదాలు జరిగిన సందర్భంలో సంక్షేమ బోర్డు ద్వారా ఆదుకోవాలని కోరారు. డ్రైవర్లకు భద్రత కల్పించాలిని అన్నారు. దేశంలో కార్మిక హక్కులు హరిస్తూ తీసుకువస్తున్న ప్రమదభరిత లేబర్ కోడ్స్ అమలు చేయవద్దని దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెలో ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్లు టైర్ బంద్ నిర్వహించి సమ్మెలో పాల్గొనాలని కోరారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కార్మిక వర్గం నిర్వహిస్తున్న సమ్మెలో వాహన డ్రైవర్స్ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. పట్టణంలో ప్రయాణికుల కు అందుబాటులో ఆటోలు నిలుపు కోవడానికి వీలుగా ఆటోస్టాండుకు అవకాశం కల్పించాలని అన్నారు. 4చక్రాల వాహన దారులకు పెనుమూడి, పులిగడ్డ వారధి టోల్ టాక్స్, నేషనల్ హైవే పేరుతో పులిగడ్డ నుండి కిలోమీటర్ దూరంలో మోపిదేవి వద్ద నూతనంగా టోల్ ట్యాక్స్ పేరుతో రెండు చోట్ల వసూలు చేయడం వాహన దారులకు ఆర్థిక భారం అవుతుందని అన్నారు. 15 కిలోమీటర్ల పరిధి వరకు స్థానికత పరిధి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆటో డ్రైవర్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్ను ప్రహ్లాదుడు, వినాయక సుమో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్, మదర్ థెరిస్సా, మణికంఠ, భగత్ సింగ్ ఆటో డ్రైవర్స్ యూనియన్, షిరిడి సాయి ట్రక్కీ డ్రైవర్స్ యూనియన్, ఖలేషా, వై వాసు, బి నాగరాజు, పి విజయ్, రాము, గాంధీ, ఎం సాయి, బాలు, సిఐటియు నాయకులు కె ఆశీర్వాదం, కెవి లక్ష్మణరావు పాల్గొన్నారు.

మెప్మా ఆర్పీలకు ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి - చీరాల

మున్సిపల్ మెప్మా సిబ్బందికి ట్యాబ్‌లు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందదర్భంగా శాసన సభ్యులు ఎంఎం కొండయ్య మాట్లాడారు. తమది పేద ప్రజలు ప్రభుత్వమని అన్నారు. సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో ఆర్పీలకు ట్యాబ్‌లు, డిజి లక్ష్మీలకు బయోమెట్రిక్ మిషన్ల పంపిణీ శుక్రవారం పంపిణీ చేశారు. గత ప్రభుత్వంలో మాస్క్ అడిగిన డాక్టర్ సుధాకర్‌ను అణచివేయడమే కాకుండా అకారణంగా మానసికంగా హింసించి మరణానికి దారి తీసిన రాక్షస విధానం ప్రజలందరూ చూశారని గుర్తు చేశారు. ప్రజాతీర్పుతో అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం ఉద్యోగుల అవసరాలు గుర్తించి తగిన విధంగా వనరులు అందిస్తూ పరిపాలన సాగిస్తోందని అన్నారు. మెప్మా ఆర్పీలకు ఒక్కోటి రూ.30వేల విలువైన ట్యాబ్‌లు పంపిణీ చేయడం, డిజి లక్ష్మీలకు బయోమెట్రిక్ పరికరాలు అందించడం రెండు ప్రభుత్వాలకు ఉన్న వ్యత్యాసం చూపుతుందని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో టిడిపి ప్రభుత్వం బ్యాంకు రుణాలు, వ్యక్తిగత రుణాలు మంజూరు చేస్తోందని తెలిపారు. ఇటీవల టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో 1050 మందికి పైగా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు

మెప్మా ఆర్పీలకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

కల్పించామని అన్నారు. చీరాల మున్సిపాలిటిని ఇతర మున్సిపాలిటీలకు ఆదర్శంగా అభివృద్ధి చేయాలన్నదే తన లక్ష్యమని అన్నారు. కంప్యూటర్ పరిజ్ఞానం ప్రస్తుతానికి కీలకం కావడంతో మహిళా శిక్షణ కోసం ప్రత్యేకంగా భవనం నిర్మించేందుకు చర్యలు చేపడతామని అన్నారు. అంతవరకూ తాత్కాలిక భవనంలో శిక్షణ కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఆర్పీలు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని కోరారు. మెప్మా సిఎంఎం డిసిహెచ్ కొండయ్య ఆధ్వర్యంలో ఆర్పీలు ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో కమిషనర్ అబ్దుల్ రషీద్, డిఈ రఘురాం, కౌన్సిలర్లు సూరగాని లక్ష్మి, మించాల సాంబశివరావు, ఉల్లిపాయల సుబ్బయ్య, గోలి స్వాతి, సల్లూరి సత్యానందం, గొట్టిపాటి ఎబినేజర్, గుంటూరు ప్రభాకరరావు పాల్గొన్నారు.

మండల సమవేశంలో మాట్లాడుతున్న ఎంపిపి యారం వనజ

అధికారులు నిబద్ధతతో పనిచేయాలి

ప్రజాశక్తి - కర్లపాలెం

గ్రామీణ ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కరించే విధంగా అధికారాలు నిబద్ధతతో పని చేయాలని ఎంపిపి యారం వనజ సూచించారు. గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. అభివృద్ధి పనుల నిర్వహణలో ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుని చేయాలని కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎంపిటిసి తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ ఎఫ్‌సిఐ గొడోన్ నుంచి ముక్క పురుగులు విపరీతంగా వస్తున్నాయని, దీని వల్ల నల్లమోతువారిపాలెం, ఎంవిరాజుపాలెం, సత్యవతిపేట గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అంతే కాకుండా జాతీయ రహదారిపై వెళ్లే సమయంలో పురుగులు 4 నుంచి 7 గంటల సమయంలో కళ్ళల్లో కూడా పడటం వల్ల వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నారని, గోడౌన్ నిర్వహకులపై చర్యలు తీసుకోవాలని కోరారు. వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో జరుగుతున్న పనులు వివరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ అద్దూరి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు పందరబోయిన సుబ్బారావు, అధికారులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతిదనిధులు పాల్గొన్నారు.

వాహనదారులకు

నాణ్యమైన పెట్రోల్ అందించాలి

పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన కలెక్టర్ వెంకటమురళి

పెట్రోల్ బంక్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ వెంకటమురళి, ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-కర్లపాలెం

వాహనదారులకు నాణ్యమైన పెట్రోల్ అందించాలని జిల్లా కలెక్టర్ జె వెంకటమురళి అన్నారు. శుక్రవారం కర్లపాలెం రోడ్డులో ఎఫ్‌సిఐ గోడౌన్స్ పక్కన బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు తనయుడు వేగేశన రాకేష్ వర్మ నూతన గాయత్రి పెట్రో పవర్ (పెట్రోల్ బంక్) ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు , బావుడా ఛైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ నాణ్యమైన పెట్రోల్‌ను వాహనదారులకు అందుబాటులోకి తీసుకొచ్చామని, ప్రతి వాహనదారుడూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్.డి.ఓ. గ్లోరియా, ఎం.ఆర్.ఓ. సలీమా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్‌రెడ్డి, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బిజెపి నాయకులు యార్లగడ్డ లక్ష్మీనారాయణ, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదానికి గురైన వాహనంలో

రూ.10 కోట్ల బంగారు ఆభరణాలు

లీగల్‌గానే రవాణా చేస్తున్నట్లు గుర్తింపు

ప్రమాదానికి గురైన వాహనం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

విజయవాడ నుంచి నెల్లూరు వైపు బొలెరో ట్రాన్స్‌పోర్ట్ వాహనం వేగంగా దూసుకెళుతోంది. ఒంగోలు సమీపంలో హైవేపై రాగానే ఎదురుగా వెళుతున్న ఓ లారీనీ ఓవర్ టేక్ చేయబోయి ఢీకొట్టింది. దీంతో బొలెరో ట్రాన్స్‌పోర్ట్ వాహనం ముందుభాగం ధ్వంసం కాగా వాహన డ్రైవర్‌కు గాయాలయ్యాయి. పోలీసులు వెంటనే డ్రైవర్‌ను ఆసుపత్రికి తరలించారు... దెబ్బతిన్న వాహనాన్ని ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్‌కు తరలించి సిఐ విజయ్‌కృష్ణకు సమాచారం అందించారు. ఆ తరువాత బొలెరో వాహనంలో ఏముందో అని పోలీసులు పరిశీలించారు. దీంతో ఒక్కసారిగా పోలీసుల కళ్ళు బైర్లు కమ్మాయి. వాహనంలో 10 కోట్ల విలువైన బంగారు నగలు ఉన్నట్లు గుర్తించారు. బిత్తరపోయిన పోలీసులు ప్రకాశం జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్‌కు సమాచారం అందించి విచారణ చేపట్టారు. జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు విచారణ చేపట్టగా వాహనం పలు ప్రాంతాల్లోని వివిధ బంగారు నగల దుకాణాల్లో ఆర్డర్లపై చేయించిన బంగారు నగలను సరఫరా చేసే సీక్వెల్ గ్లోబల్ ప్రెసీయస్ లాజిస్టిక్ కంపెనీకి చెందిన వాహనంగా గుర్తించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని ప్రముఖ బంగారు నగల దుకాణాల్లో బంగారు నగలను చేరవేసే లాజిస్టిక్ కంపెనీకి చెందిన వాహనం రోడ్డు ప్రమాదానికి గురైనట్టు తెలుసుకుని వాటి పత్రాలను పరిశీలించారు. బంగారు నగలకు సంబంధించి జిఎస్‌టి, ఇతర పన్నులను చెల్లించారా... లేదా అన్న విషయాన్ని నిర్ధారించుకునేందుకు జిఎస్‌టి అధికారులు నగల తరలింపునకు సంబంధించి పత్రాలు పరిశీలించారు.

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మధుసూదనరావు

కలెక్టర్ తమీమ్‌అన్సారియాకు సత్కారం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా ఏడాది కాలం పూర్తిచేసుకున్న తమీమ్ అన్సారియాని ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా శాఖ, ఏపీ జేఏసీ అమరావతి ఉమెన్ వింగ్ నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది శుక్రవారం ఘనంగా సత్కరించారు. రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఏపీజెఎసి అమరావతి జిల్లా ఛైర్మన్ పిన్నిక మధుసూదనరావు, జిల్లా కోశాధికారి ఊతకోలు శ్రీనివాసరావు, కలెక్టరేట్ అధ్యక్షులు సాయి శ్రీనివాస్, ప్రశాంత్, ఏపీ జెఎసి ఉమెన్ వింగ్ ఛైర్మన్ జయలక్ష్మి, కలెక్టరేట్ సూపరిటెండెంట్ నాగలక్ష్మి కలెక్టర్‌కు అభినందనలు తెలిపారు.

ఆంధ్రకేసరి యూనివర్శిటీకి నిధులివ్వండి

- దామచర్ల జనార్ధనరావు
- మంత్రి నారా లోకేష్‌తో ఒంగోలు ఎమ్మెల్యే భేటీ

లోకేష్‌తో దామచర్ల జనార్ధన్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్రకేసరి యూనివర్శిటీ అభివృద్ధికి నిధులిచ్చి టీచింగ్ స్టాఫ్ సమస్యను పరిష్కరించాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు కోరారు. ఉండవల్లి నివాసంలో శుక్రవారం రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ ఒంగోలు నియోజకవర్గం, ప్రకాశం జిల్లాలోని ప్రధాన సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రధానంగా జిల్లాలోని ఆంధ్రకేసరి యూనివర్సిటీ అభివద్ధి కి నిధులు ఇవ్వాలని, టీచింగ్ స్టాఫ్ సమస్యను తీర్చాలని కోరారు. ఒంగోలు నియోజకవర్గంలో యువగళం పాదయాత్రలో భాగంగా హామీ ఇచ్చిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ త్వరగా మంజూరు చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి పూర్తి సహకారం అందించాలని ఎమ్మెల్యే దామచర్ల కోరారు. స్పందించిన మంత్రి నారా లోకేష్ ఒంగోలు అభివృద్ధిలో తన పూర్తి సహకారం ఉంటుం దని హామీ ఇచ్చారు. ఆంధ్ర కేసరి యూనివర్శిటీ అభివృద్ధికి నిధులు ఇస్తామని, టీచింగ్ స్టాఫ్ సమస్యను పరిష్కరిస్తానని తెలియజేశారు

మంత్రి నారాయణకు అర్జీ ఇస్తున్న నాయకులు

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మంత్రికి వినతి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని, తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకువాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ పట్టణ మున్సిపల్ శాఖామంత్రి పి నారాయణకు వినతిపత్రం అందించారు. శుక్రవారం నాడు ఒంగోలు పర్యటనకు వచ్చిన మంత్రిని కలెక్టర్ కార్యాలయంలో యూనియన్ నాయకులు కలసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి మహేష్ మాట్లాడుతూ కార్మికులకు అందరికీ వేతనాలతో పాటు ఎటువంటి షరుతులు లేకుండా తల్లికి వందనం వంటి సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. ఒంగోలు నగరంలో పారిశుద్ధ్య విభాగం లో పనిచేస్తున్న కార్మికులు అనారోగ్యంతో చనిపోయిన కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రిటైర్ అయిన కార్మికుల కుటుంబ సభ్యులకి ఉపాధి కల్పించాలని కోరారు. మరణించిన కార్మికుల కుటుంబానికి రెండు లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా గత రెండు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్నట్లు ఆయన దృష్టికి తెచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పారిశుద్య విభాగం లో పనిచేస్తున్న కార్మికుల్ని రాజకీయ కారణాలతో ఒంగోలు నగరంలో పలువురు కార్మికులు విధుల నుంచి ఆపారన్నారు. పని ఆపిన కార్మికులను వెంటనే విధుల్లో తీసుకోవాలని, కోవిడ్ కాలంలో పనిచేసిన కార్మికులకూ ఆప్కాస్ కార్మికులకు సమాన వేతనం ఇవ్వాలని కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇల్లు లేని పేద కుటుంబానికి రెండు సెంట్లు స్థల కేటాయింపు మున్సి పాలిటీ కార్మికులకు వర్తింపజేయాలన్నారు. గత 15 సంవత్సరాల నుండి మున్సిపల్ కార్మికుల్లో వివిధ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు జి.నరసింహా, టి.విజయమ్మ తదితరులు ఉన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ముత్తుముల

ప్రజాశక్తి-గిద్దలూరు

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి శుక్రవారం ఉదయం నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న 34 మందికి 6వ విడతగా మంజూరు అయిన రూ.34,88,968 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడే వారికి ముఖ్యమంత్రి సహాయనిధి అనేది ఒక ఆపన్న హస్తం అని తెలిపారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించటమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రస్తుతం పట్టణాల్లోని కార్పొరేట్ హాస్పిటల్స్‌లో పేదవారు నాణ్యమైన వైద్యం పొందవచ్చునని, వారికి అయిన ఖర్చును ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పొందవచ్చని తెలిపారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ అనేకమంది పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి అండగా నిలవాలన్నదే చంద్రన్న కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. పేద ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందిస్తుందని అన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలోని 276 మంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.2,86,93,616 అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వం చేసిన మంచిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

చెంచు గిరిజనుల

ఆర్థికాభివృద్ధికి ముందడుగు

ఐటీడీఏ ఆధ్వర్యంలో మేకల పంపిణీ

మేకలు అందజేస్తున్న ఐటిడిఎ అధికారులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

నియోజకవర్గంలోని చెంచు గిరిజనులకు సీసీడీపీ పథకం కింద ఐటిడిఏ ఆధ్వర్యంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు సహకారంతో 25 మంది చెంచు మహిళలకు ఒక్కొక్కరికి మూడు చొప్పున మేకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం పాలుట్ల చెంచుగూడెం, కొర్రపోలు, పెద్దమంతనాల, మురికిమళ్ల, గారపెంట గిరిజన గ్రామాల్లో జరిగింది. పాలుట్ల చెంచుగూడెంలో 12 మంది, కొర్రపోలు, పెద్దమంతనాలలో ఐదుగురు, మురికిమళ్ల, గారపెంటలలో నలుగురు మొత్తం 25 మందికి మేకలు పంపిణీ చేశారు. ఉపాధి అవకాశాలు పెరిగి స్వయం ఉపాధి ద్వారా అభివృద్ధి చెందాలని ఐటీడీఏ ఏపీవో సురేష్‌కుమార్ తెలిపారు. ఈ మేకల పెంపకం ద్వారా గ్రామీణ, గిరిజన మహిళలకు పశుపాలనలో శిక్షణ కల్పించి వారి జీవనోపాధిని బలోపేతం చేయడం ముఖ్య లక్ష్యమని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సీసీడీపీ పథకం గిరిజన అభివృద్ధికి కీలకంగా నిలుస్తుందని తెలిపారు. గిరిజనులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని కుటుంబాలను అభివృద్ధి పరచుకోవాలని వివరించారు. రాష్ట్ర గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్లు చెవుల అంజయ్య, కాండ్లావత్ సేవ్యా నాయక్‌లు మాట్లాడుతూ రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ ద్వారా ప్రకాశం జిల్లా పరిధిలోని నల్లమల అటవీ ప్రాంతంలో గల ఏడు గిరిజన మండలాల్లోని గిరిజనులను అన్ని రకాలుగా ఆదుకుంటామన్నారు. గిరిజన సంక్షేమ పథకాలను అందించడంలో కీలకంగా నిలుస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ప్రాజెక్టు మేనేజర్ పీక్లా నాయక్, వెలుగు ఏపీడి కేజీ నాయక్, స్పెషల్ ఆఫీసర్ నాగేశ్వరరావు, వెంకటాద్రిపాలెం సర్పంచ్ బోడా శ్రీశైలపతి నాయుడుతో పాటు ఐటిడిఏ సిబ్బంది పాల్గొన్నారు.

30న కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - రేపల్లె

కె సాంబశివరావు

మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈనెల 30న కౌన్సిల్ హాలులో జరుగుతుందని కమిషనర్ కె సాంబశివరావు తెలిపారు. ఎజెండాలో పది అంశాలు పొందుపర్చినట్లు తెలిపారు. చైర్మన్ కట్ట మంగ సుబ్బారావు అధ్యక్షతన సమావేశం జరుగుతుందని, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు హాజరు కావాలని కోరారు.

ఎస్ఐగా చౌదరి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - పర్చూరు

ఎస్ఐ జివి చౌదరి

పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా జివి చౌదరి శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అల్లర్లు చేసే వారు, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయనను స్టేషన్ సిబ్బంది అభినందించారు.

పనులు ప్రారంభిస్తున్న టిడిపి నాయకులు, అధికారులు

జలజీవన్ మిషన్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని గోవాడ గ్రామంలో జలజీవన్ మిషన్ పనులను అధికారులు శుక్రవారం ప్రారంభించారు. గ్రామంలో ప్రతి ఇంటికి తాగునీరు అందించేందుకు రూ.59.40 లక్షల వ్యయంతో జలజీవన్ మిషన్ పనులు చేపట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని ప్రవేశ పెట్టాయని అధికారులు తెలిపారు. పైపులైన్ పనులను స్థానిక టిడిపి నాయకులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న రోటరీ సభ్యులు

టాయిలెట్స్ క్లీనర్‌కు ఆర్థిక చేయూత

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక బొమ్మల సెంటర్ సమీపంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజల, ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించిన టాయిలెట్స్ క్లీనర్‌గా పనిచేస్తున్న బొజ్జ నరసింహులుకు రోటరీ సభ్యులు స్థానిక రోటరీ భవన్‌లో రూ.11వేల నగదు సహాయం శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ ప్రతినిధులు మాట్లాడుతూ క్లీనర్ నరసింహులు అనారోగ్యం కారణాలతో బాధ పడుతున్నారని తెలిపారు. అతని వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించినట్లు పేర్కొన్నారు. గ్రామంలో రోటరీ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మౌళిక సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు తోకల కృష్ణమోహన్, కోమటి ఆంజనేయులు, కోడూరి సుబ్రహ్మణ్య చారి, గడ్డిపాటి శ్రీనివాసరావు, పోలిశెట్టి చంద్రశేఖరరావు, నాగబైరు శ్రీనివాసరావు, పాబోలు వెంకటేశ్వర్లు, పాబోలు ఉదయభాస్కర్, కాసా అశోక్ కుమార్ పాల్గొన్నారు.

కెజిబివిలో నిలిచిపోయిన తరగతి గదుల నిర్మాణం

ప్రజాశక్తి - సంతమాగులూరు

అసంపూర్తిగా నిలిపోయిన నిర్మాణాలు

మండలంలోని ఏల్చూరులో ఉన్న కెజిబివి విద్యాలయంలో చాలీ చాలని గదుల్లోనే విద్యార్థినులు చదువు కొనసాగిస్తున్నారు. 2011లో విద్యాలయం నిర్మించారు. అప్పట్లో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యా బోధన ఉండేది. తర్వాత ఇంటర్ వరకు బోధన కూడా కల్పించడంతో ఉన్న తరగతి గదులు సరిపోవడంలేదు. ఉన్న గదుల్లో సగం పిల్లల వసతికే సరిపోతున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం రెండేళ్ల క్రితం బాలికల విద్యాలయం ప్రక్కనే రెండోదశ నాడు, నేడు నిధులతో 8 తరగతి గదులు మంజూరు చేశారు. ఈ గదుల నిర్మాణం ప్రారంభించారు. దర్వాజ ఎత్తు వరకు గోడల నిర్మాణం చేశారు. ఆతర్వాత నిర్మాణ పనులు ఆగిపోయాయి. ప్రస్తుతం 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు 280 మంది విద్యార్థినులు ఇబ్బందులు పడుతూ చదువుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అదనపు తరగతుల పునర్నిర్మాణం కొరవ పనులు వెంటనే చేపట్టాలని విద్యాలయం ఎస్ఓ శ్రీలక్ష్మి కోరుతున్నారు.

పాఠశాలకు కంప్యూటర్ బహూకరణ

పాఠశాలకు కంప్యూటర్ బహుకరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని కొండమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వడ్డవల్లి వీరనారాయణ రూ.50వేల విలువైన వస్తువులను శుక్రవారం బహుకరించారు. ఈ సంవత్సరం కొత్తగా ఉన్నత పాఠశాలగా మారిన కొండమూరు పాఠశాలకు కంప్యూటర్, ప్రొజెక్టర్, కుర్చీలు ఆయన బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసు బాబు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

వేమూరు : మండలంలోని జంపని జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో సోషల్ అసిస్టెంట్‌గా పని చేయుచున్న ఎ కన్యకాపరమేశ్వరి రూ.22వేల విలువైన వైఫై ప్రింటర్ బహుకరించారు. ఈనెల 30న ఉద్యోగ విరమణ సందర్భంగా పాఠశాలకు అవసరమైన ప్రింటర్ బహుకరించడం పట్ల హెచ్ఎం బద్రీ నారాయణ, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ విజయబాబు, ఇంచార్జి హెచ్ఎం మధుమయి, ఉపాధ్యాయులు రసింహారావు, పార్థసారథి, రాంబాబు, శాంతిశ్రీ, మెస్సిరని, భాగ్యమ్మ, సుహానా, థెరిసమ్మ అభినందించారు.

పాఠశాలకు వైఫై ప్రింటర్ అందజేస్తున్న కన్యకా పరమేశ్వరి

హెచ్ఐవి వ్యాధి పట్ల జాగ్రత్తగా ఉండాలి

ప్రజాశక్తి - పర్చూరు

హెచ్ఐవి స్క్రీనింగ్ టెస్ట్ చేస్తున్న డాక్టర్ చంద్రశేఖర్

ప్రతి ఒక్కరూ హెచ్ఐవి వ్యాధిపట్ల అవగాహన కలిగి ఉండటమే కాకుండా వ్యాధి సోకకుండా జాగ్రత్తలు పాటించాలని ఉప్పుటూరు హోమియో వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండలంలోని ఉప్పుటూరు వైద్యశాలలో జాతీయ హెచ్ఐవి పరీక్షల దినోత్సవం సందర్భంగా గ్రామస్తులకు స్క్రీనింగ్ పరీక్షలు శుక్రవారం నిర్వహించారు. కేవలం నియంత్రణ లేని లైంగిక కార్యకలాపాల వల్లే కాకుండా పాజిటివ్ వ్యక్తికి వాడిన సిరంజిలు, నీడిల్స్, రక్త మార్పిడి వల్ల కూడా హెచ్ఐవి సోకుతుందని తెలిపారు. కావున రక్త మార్పిడి, ఇంజక్షన్లు వేసుకునేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. సాధారణంగా సంక్రమించే వ్యాధి కాదు కాబట్టి సమాజంలో హెచ్ఐవి పాజిటివ్ వ్యక్తులను చిన్న చూపు చూడకూడదని తెలిపారు. వ్యాధి వచ్చిన తర్వాత వైద్యం కన్నా రాకుండా ముందు జాగ్రత్త పడడం మంచిదని చెప్పారు.

చేతి గ్లౌజులు పంపిణీ చేస్తున్న డాక్టర్‌చంద్రశేఖర్

పరిశుభ్రతతో వ్యాధుల నివారణ

ప్రజాశక్తి - పర్చూరు

పరిసరాల పరిశుభ్రత పాటించడం వల్ల అంటు వ్యాధులకు దూరంగా ఉంటాయని ఉప్పుటూరు హోమియో వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. మండలంలోని ఉప్పుటూరు వైద్యశాలలో జాతీయ సురక్షిత పని ప్రదేశం దినోత్సవం సందర్భంగా పారిశుధ్య కార్మికులకు అవగాహన కల్పించారు. వీలైనంత వరకు పారిశుధ్య కార్మికులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు. పారిశుధ్య కార్మికులకు పంచాయతీ కార్యదర్శి నీలం వెంకట్ రామకృష్ణతో కలిసి చేతి తొడుగులు అందజేశారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఒ కె నేతాజీ

చెత్త సేకరణపై అవగాహన

ప్రజాశక్తి - కారంచేడు

గ్రామాల్లో తడి, పొడి చెత్త వేరువేరుగా సేకరణపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఎంపిడిఒ కె నేతాసి కోరారు. మండలంలోని రంగప్ప నాయుడువారి పాలెం, కొడవలివారిపాలెం, స్వర్ణపాలెం, స్వర్ణ పంచాయతీల్లో ఆయన గ్రామీణ పారిశుద్యంపై అవగాహన కల్పించారు. చెత్త సేకరణపై అవగాహన కల్పిస్తూ ప్రచురించిన కరపత్రాలు పంపిణీ చేశారు. గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చూసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ ఎల్‌కె కృష్ణ, పంచాయతీ కార్యదర్శులు రేవతి, ఆషా జ్యోతి, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

ముద్దాయిల వివరాలు చెబుతున్న పోలీసులు

హత్యాయత్నం నిందితులకు జైలు శిక్ష

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని కుందుర్రులో 2020లో జరిగిన హత్యాయత్నం కేసులో ఆరుగురు నిందితులకు ఏడేళ్ల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.17 వేల జరిమాన విధిస్తూ అద్దంకి అసిస్టెంట్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి డి నాగ వెంకటలక్ష్మి గురువారం తీర్పు వెలువరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుందుర్రు గ్రామానికి చెందిన బొమ్మినేని కృష్ణయ్యకు ముద్దాయిలైన జడ వెంకటేశ్వర్లు, జడ వీరాంజనేయులు, జడ వెంకటరావు, జడ శ్రీనివాసరావు, జడ గోపి, కొనికి యోగయ్య మధ్య పాత గొడవలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో 2020 నవంబర్ 11న సాయంత్రం కృష్ణయ్య అతని బాబాయి వీరస్వామి బెండకాయలు కాటా వేసే నిమిత్తం కొమ్మలపాడు వెళ్లి తిరిగి కుందుర్రు వచ్చే సమయంలో ముద్దాయిలు హత్య చేసే ఉద్దేశంతో మామిళ్ళపల్లి సమీపంలోని అద్దంకి బ్రాంచ్ కెనాల్ సప్టా వద్ద కాపు కాసి వారి వద్ద ఉన్న గొడ్డళ్లు, కత్తులు, కర్రలతో ఇరువురిపై దాడి చేశారు. దీంతో కృష్ణయ్యకు కాలు విరిగింది. వీర స్వామికి చేయి విరిగింది. తీవ్ర గాయాలైన ఇద్దరినీ 108లో అప్పట్లో ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై అప్పటి ఎస్ఐ జి శివన్నారాయణ కేసు నమోదు చేశారు. ఐదేళ్ల తర్వాత కేసు విచారణకు రావడంతో ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు సీఐ వెంకటరావు ఆధ్వర్యంలో ఎస్ఐ పట్టాభిరామయ్య పర్యవేక్షణలో సిబ్బంది కె వెంకటేష్, పి కృష్ణ సాక్షులను సరైన పద్ధతిలో నిర్భయంగా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇచ్చి కోర్టుకు హాజరుపర్చారు. నిందితులపై మోపబడిన నేరాన్ని నిరూపించడంలో న్యాయమూర్తి శిక్షలు విధించారు. కేసు విచారణలో సహకరించిన పోలీసు అధికారులు, కోర్టు మానిటరింగ్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

అర్జీలు స్వీకరిస్తున్న టిడిపి నాయకులు

సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్

ప్రజాశక్తి - చీరాల

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్ అన్నారు. స్థాని తెలుగు దేశం కార్యాలయంలో ఎంఎల్ఎ కొండయ్య ఆదేశాలతో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ సమస్యలను సంబంధిత అధికారులకు సిఫార్సు చేసినట్లు తెలిపారు. సమస్యలు సత్వరమే పరిష్కారం చేసే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. సమస్యలు గుర్తించి అధికారులకు వివరించాలని చెప్పారు. 110 అర్జీలు వచ్చాయని తెలిపారు. వీటిలో పెన్షన్ కోరుతూ 20, ఇళ్ల స్థలాల కోసం 85, ఇతర సమస్యలపై 5 అర్జీలు వచ్చాయని అన్నారు. తెలుగుదేశం నాయకులు గంజి పురుషోత్తం, కారంపూడి పద్మిని, ప్రసన్న పాల్గొన్నారు.

ఎల్‌పిఎంకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని యద్దనపూడి, వింజనంపాడు, జాగర్లమూడి, గన్నవరం గ్రామాల్లో రీ సర్వే పూర్తయిందని తహశీల్దారు కె రవికుమార్ తెలిపారు. ఆయా గ్రామాలకు సంబంధించి జాయింట్ ఎల్‌పిఎంను విడదీయాలని డైరెక్టర్ సర్వే శాఖ ఎపి ప్రభుత్వం సూచించిందని తెలిపారు. రైతులందరూ జూన్ 30 నాటికి తమ జాయింట్ ఎల్‌పిఎంను విడదీసేందుకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈనె 30 వరకు రూ.50 రుసుంతో చాలానా చెల్లించాలని తెలిపారు. అనంతరం రూ.550తో చలనా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు నిర్ణీత తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రైతులు ఈ అవకాశాన్ని నిర్ణీత సమయంలో ధరాకాస్తులు చేసుకుని భూ సమస్యలు పరిష్కరించుకునేందుకు సద్వినియోగం చేసుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు

రైతులను ఆదుకునేందుకే బర్లీ కొనుగోళ్లు

- చీరాల, పర్చూరు పొగాకు కేంద్రాల పరిశీలన
- తొలిసారి మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు
- ప్రతి రైతు సీఎం యాప్‌లో రిజిస్ట్రేషన్ తప్పనిసరి
- తేమ 19శాతం కన్నా మించకుండా చూసుకోవాలి
- శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు

ప్రజాశక్తి - పర్చూరు

కంపెనీలు కొనుగోలు చేయక, సరైన ధర లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతాంగాన్ని ఆదుకునేందుకు సిఎం చంద్రబాబు చొరవతో దేశంలో ఎక్కడా లేని విధంగా చరిత్రలో తొలిసారి మార్క్‌ఫెడ్ ద్వారా బర్లీ పొగాకు కొనుగోలు చేస్తుందని శాసన సభ్యులు ఏలూరి సాంబశివ రావు పేర్కొన్నారు. నియోజకవర్గంలో శుక్రవారం ఆయన విస్తృతంగా పర్యటించారు. చీరాల, పర్చూరు కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఆయన రైతుల వద్ద నిల్వ ఉన్న పొగాకు మండెలను పరిశీలించారు. పొగాకు గ్రేడింగ్ విధానాన్ని పరిశీలించారు. చీరాలలో కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కొండయ్యతో కలసి సందర్శించారు. ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్న విధానాన్ని, సౌకర్యాలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. పొగాకు కొనుగోళ్లలో పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రైతన్న శ్రేయసుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. చివరి ఆకు వరకు కొనుగోలు చేస్తామని తెలిపారు. దేశ చరిత్రలో కూటమి ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని తెలిపారు. మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేయడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతకు నిదర్శనం అన్నారు. రైతులకు అండగా నిలిచేందుకు నల్లబర్లి పొగాకు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు న్యాయమైన ధర లభించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. ప్రభుత్వ సూచనలు తప్పకుండా పాటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి రైతు తప్పనిసరిగా సీఎం యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, తేమ 19శాతం కన్నా మించకుండా ఉంచాలని సూచించారు. కొనుగోలులో ఎలాంటి సమస్యలు వచ్చినా రైతులు నేరుగా తమను కలిసి చెప్పవచ్చని అన్నారు. రైతులకు వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రైతులు సమయమనం పాటించి పొగాకు కొనుగోలు సజావుగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ విజ్ఞత, విచక్షణతో ఆలోచించాలని, వివాదాలకు తావు లేకుండా రైతులకు మేలు జరిగేలా చూడాలని అన్నారు.

రైతులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

ఎఎంసిలో వినతుల స్వీకరణ

స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ (ఎఎంసి), స్వర్ణలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆకస్మికంగా పొగాకును సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు, వ్యాపారులు, స్థానిక ప్రజలు తమకు ఎదురవుతున్న సమస్యలు ఆయన దృష్టికి తెచ్చారు.

చీరాల : పొగాకు రైతులను ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని, అన్ని విధాలుగా అండగా ఉంటూ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు న్యాయం చేస్తుందని శాసన సభ్యులు ఎంఎం కొండయ్య అన్నారు. స్థానిక వేర్ హౌస్ గొడన్‌లో బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు చెప్పారు. తేమలేని పొగాకు బేళ్ళు కొనుగోలుకు తీసుకొని రావాలని రైతులకు సూచించారు. పొగాకు కొనుగోలు విషయంలో రైతులు అధైర్యపడొద్దని చెప్పారు. చివరి ఆకు వరకు ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చీరాలలో పొగాకు పరిశీలిస్తున్న ఎమ్మెల్యేలు సాంబశివరావు, కొండయ్య

తహశీల్దారు రవికుమార్‌ను అభినందిస్తున్న దృశ్యం

తహశీల్దారుకు సత్కారం

ప్రజాశక్తి - యద్దనపూడి

తహశీల్దారు కె రవి కుమార్‌ను కలెక్టర్ జె వెంకట మురళి ఘనంగా సన్మానించారు. రెడ్ క్రాస్ సొసైటీలో అత్యధికంగా సభ్యత్వం నమోదు చేయించి నందుకు ఆయనకు అవార్డు, ప్రశంసా పత్రం అందజేశారు. గోల్డెన్, జీవితకాల సభ్యత్వాలు చేర్పించడం వల్ల ఆయనకు గౌరవం దక్కింది. కలెక్టర్ ద్వారా సన్మానం పొందిన ఆయనను కార్యాలయ సిబ్బంది విష్ణు, శేషు, సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ భాస్కరరావు, వసంతరావు, పావని, జ్యోతి, గంగాదర్, సర్వేయర్లు బాషా అభినందించారు.

ఎడిఎగా లక్ష్మి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - రేపల్లె

ఎడిఎ అద్దేపల్లి లక్ష్మి

వ్యవసాయ ఎడిఎగా అద్దేపల్లి లక్ష్మి ఉద్యోగ బాధ్యతలు శుక్రవారం స్వీకరించారు. బాపట్ల ఎడిఎగా పని చేస్తున్న ఆమె సాధారణ బదిలీల్లో భాగంగా రేపల్లెకు వచ్చారు. ఇక్కడ ఎడిఎ (ఎఫ్‌ఎసి)గా పని చేస్తున్న ఆర్ విజయ బాబు దుగ్గిరాల ఎడిఎగా బదిలీపై వెళ్లారు. బాధ్యతలు స్వీకరణ అనంతరం లక్ష్మీ మీడియాతో మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. విఏఎల ద్వారా రైతులకు ఎప్పటికప్పుడు వ్యవసాయ మెలుకువలు, పంటల సాగు గురించి సూచనలు, సలహాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని, ముందస్తు గానే వర్షాలు పడటం వలన రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయని అన్నారు. ఖరీఫ్ సాగు ఈ సారి పెరిగే అవకాశం ఉందన్నారు. విత్తనాలు, ఎరువులు సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు.

ఎడిఎ లక్ష్మీకి శుభాకాంక్షలు

ఎడిఎగా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీని వ్యవసాయ అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రేపల్లె, భట్టిప్రోలు, చెరుకుపల్లి, వేమూరు, నగరం, నిజాంపట్నం వ్యవసాయాధికారులు మహేష్ బాబు, వాగోలు బుష్, ఫరూక్, ప్రేమ సాగర్, రమేష్ బాబు, విజయ రాజు, ఎఫ్‌టిసి ఎఒ హేమసుందర్, ఎఇఓలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ శ్రీహర్ష

ఆరోగ్య పథకాలపై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి - యద్దనపూడి

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఎంపిహెచ్ఒలు, మండల, గ్రామ స్థాయి ఆరోగ్య సిబ్బందితో శుక్రవారం సమావేశం నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ శ్రీహర్ష మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య పథకాలను గ్రామాల్లో ప్రజలుకు అవగాహన కల్పించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన సికిల్ సెల్ అమేనియా, టిబి ముక్తి అభయాన్ పథకాలపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రస్తుతం సర్వే చేసి గతంలో టిబి వచ్చి తగ్గిన వారు, 60ఏళ్లు దాటి ధూమపానం, మద్య పానం అలవాటు కలిగిన వారిని పరిశీలించి వారికీ టిబి పట్ల తగిన అవగాహన కల్పించాలని అన్నారు. వ్యాధికి దూరంగా ఉండినట్లు చేయాలని సిబ్బందికి సూచించారు. ఇచ్చే మందులు జాగ్రత్తగా వివరించి క్రమం తప్పకుండా వాడే విధంగా చూడాలని సూచించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ చంద్రశేఖర్, ఎంపీహెచ్ఒ వెంకటేశ్వర్లు, సూపర్వైజర్లు నాగ సుధా, నాగేశ్వరరావు, ఆరోగ్య సిబ్బంది, ఫార్మసిస్టు పి చంద్రశేఖర్, రక్త పాక్షీల టెక్నీషియన్ చెన్నకేశవరావు ఎఎన్ఎంలో నాగరాణి, సులోచన, బేగం, ఎఎన్ఎంలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పతంజలి వెల్నెస్ సెంటర్ ఏర్పాటు

ప్రజాశక్తి - బాపట్ల

ప్రకృతి సహజ సుందర తీరమైన సూర్యలంక ప్రాంతంలో పతంజలి వెల్నెస్ సెంటర్ స్థాపనకు కృషి జరుగుతుందని రాందేవ్ బాబా అన్నారు. సూర్యలంక బీచ్‌ను ఆయన తమ శిష్య బృందంతో కలిసి శుక్రవారం సందర్శించారు. వెల్నెస్ సెంటర్ ఏర్పాటుకు అన్ని విధాల అనుకూలంగా ఉంటుందని అన్నారు. సూర్యలంకలో పర్యాటక శాఖకు చెందిన రిసార్ట్స్‌ను ఆయన పరిశీలించారు. సూర్యలంక తీరం సువర్ణమయం కానుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రత్యేక అవసరాలు కలిగిన వారిని గుర్తించాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులను ఆయా గ్రామ సచివాలయాల ద్వారా గుర్తించి నమోదు చేసుకోవాలని ఎంపిడిఒ ఎస్ వెంకటరమణ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంఇఒ నీలం దేవరాజు అధ్యక్షతన భవిత కేంద్ర నిర్వాహకులు, సిఆర్‌పిలతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అప్రమత్తం చేయుటలో భాగంగా ఎంరోలేమెంట్ డ్రైవ్‌కి సంబంధించి మండల స్థాయి మీటింగ్ నిర్వహణ, ఎంరోలేమెంట్ ప్రోగ్రెస్ వృద్ధి చేయుట గురించి డిఇఒ అందరు ఎంఈఓలకు సమాచారం అందించినట్లు తెలిపారు. క్షేత్ర, మండల సాంకేతిక సిబ్బందిని యాక్టివేట్ చేయాలని చెప్పారు. ఈ డ్రైవ్‌ను పరిశీలించేందుకు రాష్ట్ర స్థాయి పరిశీలకులను నియమించినట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా సంబందిత పథకాలు ఎస్ఎంసి సభ్యులు, చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఫ్ల కార్డులతో ర్యాలీ నిర్వహించాలని సూచించారు. విద్యమిత్ర కిట్లు అందజేయనున్నట్లు తెలిపారు. బడి ఈడు పిల్లలు, బడి బయట పిల్లలను, దివ్యంగ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలో సీఆర్పీలు, పిటిఐలు, ఐఈ అర్‌పిలు, వెల్ఫేర్ అసిస్టెంట్ల ద్వారా చేర్పించాలని చెప్పారు. గూగుల్ స్ప్రెడ్ షీట్స్ ఎటువంటి తప్పులు లేకుండా అప్డేట్ చేయాలని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇడబ్ల్యూఎస్ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. కార్యక్రమంలో ఐఈడి ఉపాధ్యాయులు మేరీ ఇవాంజెలిన్, రత్నబాబు, అంగన్‌వాడి సూపర్వైజర్ సంపూర్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ వెంకటరమణ

పూర్వ విద్యార్థిని నేహాశ్రీకి ఘన సత్కారం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక విశ్వశాంతి మీడియం హై స్కూల్ పూర్వ విద్యార్థిని వాకా నేహాశ్రీకి ఖరగ్‌పూర్ ఐఐటిలో సీటు లభించటం పట్ల పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో కరస్పాండెంట్ ఎంపి వెంకట్రావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకమైన ఐఐటిలో నేహాశ్రీకి సీటు లభించటం గర్వకారణం అన్నారు. సూరేపల్లి గ్రామానికి చెందిన వాకా సతీష్, పద్మిని ప్రియ కుమార్తె నేహాశ్రీ తమ పాఠశాలలో 2010-2011 నుండి 2022-2023 వరకు చదువుకున్నారని తెలిపారు. 2017-18లో నవోదయ సీటు వచ్చినప్పటికీ కాదనుకుని తమ పాఠశాలలోనే 10వ తరగతి వరకు చదువు పూర్తి చేసుకుందని తెలిపారు. 10వ తరగతిలో 593 మార్కులతో రాష్ట్ర 3వ ర్యాంక్, ఇంటర్మీడియట్‌లో 989 మార్కులతో రాష్ట్ర 4వ ర్యాంక్, జెఇఇ అడ్వాన్స్‌లో 4191వ ర్యాంకుతో ఖరగ్‌పూర్ ఐఐటిలో మెకానికల్ ఇంజనీరింగ్ చదివేందుకు సీటు రావడం అభినందనీయమని అన్నారు. వాకా నేహాశ్రీ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తి ఇస్తుందని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఫణి పార్థసారథి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థిని వాక నేహాశ్రీని సత్కరిస్తున్న దృశ్యం

మాట్లాడుతున్న సిడిపిఓ లక్ష్మీదేవి

సమయపాలన పాటించాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

అంగన్వాన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు సమయపాలన పాటించి కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని ఎ లక్ష్మీదేవి సూచించారు. ఐసిడిఎస్ సెక్టార్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యకర్తలు జులై 1 నుండి తప్పనిసరిగా ఫేస్ క్యాప్చర్ ద్వారా హాజరు నమోదు చేయాల్సి ఉందని అన్నారు. ఫేస్ క్యాప్చర్, ఈకెవైసి చేస్తేనే టిహెచ్ఆర్ విడుదల అవుతుందని అన్నారు. ప్రభుత్వం చిన్నారులు, బాలింతలు, గర్భిణీ స్త్రీలకు అందించే పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అధిక పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాల ద్వారా ప్రతి ఒక్కరికి ఆరోగ్యపరంగా ఎంతో దోహదపడతాయని వివరించారు. సూపర్వైజర్ సంపూర్ణ పాల్గొన్నారు.

తీరంలో పరిశీలిస్తున్న రాందేవ్‌బాబా

సూర్యలంక తీరంలో వెల్‌నెస్ కేంద్రం

రాందేవ్ బాబా వెల్లడి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పర్యటిస్తున్న యోగ గురు, పతంజలి వ్యవస్థాపకులు రాందేవ్ బాబా శుక్రవారం సూర్య లంక సముద్ర తీరాన్ని సందర్శించారు. హరిత రీసార్ట్సును, అక్కడి సముద్రతీరాన్ని పరిశీలించిన రాందేవ్ బాబా సూర్య లంకలో అంతర్జాతీయ ప్రమాణాలతో వెల్‌నెస్ కేంద్రాన్ని నెలకొల్పనున్నట్లు ప్రకటించారు. రాందేవ్ వెంట పతంజలి సంస్థ సిఇవోలు బాలకృష్ణన్, సురేంద్రశర్మ ఉన్నారు.

30న మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి-గిద్దలూరు

పట్టణంలోని విజేత సాయి చైతన్య డిగ్రీ కళాశాలలో ఈ నెల 30వ తేదీ సోమవారం స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ గోపవరం రంగస్వామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ గోపవరం రంగస్వామిరెడ్డి మాట్లాడారు. ఈ సదవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తీరప్రాంతంలో పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటమురళి

ఈపురుపాలెం స్ట్రయిట్‌కట్ వద్ద

రూ.2 కోట్లతో జెట్టీ నిర్మాణం

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

అడవి పంచాయతీ, ఈపురుపాలెం స్ట్రయిట్‌కట్ కాలువ సిమెంట్ కాంక్రీట్ పనులు, జెట్టీ నిర్మాణం కోసం రూ.2 కోట్ల నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి చెప్పారు. శుక్రవారం అడవి పంచాయతీలోని ఈపురుపాలెం స్ట్రయిట్‌కట్ కాలువను కలెక్టర్ జె.వెంకటమురళి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివాదానికి కారణమైన భూమిపై కమిటీ ఏర్పాటు చేశామన్నారు. సి మౌత్' అభివద్ధి కోసం రూ.2 కోట్లు మంజూరయ్యాయన్నారు. సి మౌత్ కాలువ వద్ద డ్రెజ్జింగ్ ద్వారా పూడిక వెలికితీత పనులు త్వరలో ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. సి మౌత్ తీరప్రాంతంలో మత్స్యకారుల బోట్ల రాకపోకలకు అనుకూలంగా జెట్టి నిర్మాణం చేపడతామని చెప్పారు. జెట్టి నిర్మాణంతో మత్సకారులు బోట్లను నిలుపుకోవడం సులువుగా ఉంటుందన్నారు. రానున్న 6 నెలల్లో అభివద్ధి పనులు పూర్తి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి పి గ్లోరియా, తహశీల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ వెంకట మురళి

ఎస్టీలకు న్యాయం జరిగేలా చర్యలు

కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఎస్టీలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. ఎస్టీలు, దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం నాలుగో శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. ఎస్టీలు, దివ్యాంగుల నుంచి వచ్చిన వినతి పత్రాలకు తక్షణమే న్యాయం చేస్తామన్నారు. దివ్యాంగులు, ఎస్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులకు అధికారులు స్పందించాలన్నారు. ఈ సందర్భంగా వేటపాలెం మండలం, రామన్న పంచాయతీకి చెందిన యానాదులు తమ సమస్యలపై జిల్లా కలెక్టర్‌ను కలిశారు. తమకు ఇళ్ల స్థలాలు, పక్కా గహాలు మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు. యానాదుల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడుకి కలెక్టర్ ఆదేశాలిచ్చారు. తమ ప్రాంతంలో ఉన్న మురుగుకాలువలో చేపలు పట్టుకోవటానికి అనుమతులు ఇవ్వాలని యానాది సంఘం నేతలు కలెక్టర్‌ను కోరారు. యానాదులు మురికి కాలువలో చేపలు పట్టుకోవడానికి అనుమతులు తక్షణమే ఇవ్వాలని ఫిషరీష్ జెడికి కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఉప కలెక్టర్ లవన్న, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ప్రాంగణంలో స్కిల్ సెంటర్

బాపట్ల ఎంపీ కృష్ణప్రసాద్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

స్థల పరిశీలనలో బాపట్ల ఎంపీ కృష్ణప్రసాద్

బాపట్ల కలెక్టరేట్ ప్రాంగణంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ భవనాల నిర్మాణానికి కావలసిన స్థలం కోసం బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ శుక్రవారం పరిశీలన చేశారు. బాపట్ల జిల్లా కేంద్రంలో స్కిల్ డెవలప్మెంట్ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీ కృష్ణప్రసాద్ తెలిపారు. ఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో ముందుగా కౌన్సిలింగ్ సెంటర్, తరువాత ట్రైనింగ్ సెంటర్, ఎంఎస్‌ఎంఈ బ్యాంకు రుణాలను అందజేయడానికి ఒక కమిటీ ఉండేట్లుగా భవన సముదాయాలను నిర్మించాలన్న ఆలోచన మేరకు తగిన స్థల సేకరణ చేస్తున్నట్లు ఎంపీ కృష్ణ ప్రసాద్ చెప్పారు.

కలెక్టర్‌కు ఎపిడబ్ల్యుజెఎఫ్ అభినందనలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎపిడబ్ల్యుజెఫ్ నాయకులు

ప్రకాశం కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా బాధ్యతలు చేపట్టి ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(ఏపిడబ్ల్యుజెఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు అభినందనలు తెలియజేశారు. స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో శుక్రవారం కలెక్టర్ తమీమ్ అన్సారియాను జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా మాజీ అధ్యక్ష, కార్యదర్శులు గొట్టిపాటి నాగేశ్వరరావు, ఎస్‌పి బ్రహ్మం మాట్లాడుతూ జిల్లాను అభివద్ధి పథంలో నడిపిస్తూ ప్రజానీకానికి నిత్యం సేవ చేయాలని పరితపించే కలెక్టర్ తమీమ్ అన్సారియా అని కొనియాడారు. జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు పాఠశాలలు, కళాశాలల్లో 50 శాతం రాయితీ ఇవ్వాలని జర్నలిస్టులు కలెక్టర్‌ను కోరుతూ అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ కోసం డిఇఒకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇస్తామని, ఉత్తర్వులు అమలు చేయాలని డిఇఒ ద్వారా మండల విద్యా శాఖాధికారులకు ఆదేశాలు ఇస్తామన్నారు.

కలెక్టర్‌ను కలిసిన వారిలో ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు వి.భక్తవత్సలం, జిల్లా కార్యదర్శి దాసరి సునీల్, కోశాధికారి వి.కోటయ్య, ఉపాధ్యక్షురాలు షేక్ ఖుషీదా, జిల్లా కమిటీ సభ్యులు ఎం.ప్రసాద్‌బాబు, ప్రచార కమిటీ కార్యదర్శి ఎల్.రాజు, సీనియర్ జర్నలిస్టులు షేక్ ఫైరోజ్ బేగ్, పి.విజయ భాస్కర్‌రెడ్డి, రవికిరణ్, ఎం.అంజయ్య, పి9 మేనేజింగ్ డైరెక్టర్ పి.కిరణ్‌కుమార్, మీడియా కెమెరామెన్ అధ్యక్షులు వి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రుణాల మంజూరులో

ఉదారతతో వ్యవహరించండి

- కౌలు రైతులకు ఇతోధికంగా రుణాలు
- లక్ష్యాల సాధనకు కృషి చేయాలి
- కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశం

క్రెడిట్ ప్లాన్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తమీమ్‌అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కౌలు రైతులకు, అల్పాదాయ వర్గాలకు, స్వయం సహాయక సంఘాలకు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు, పిఎం సూర్యఘర్ యోజన పథకం లబ్దిదారులకు రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు ఉదారత తో వ్యవహరించాలని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. స్థానిక కలెక్టర్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (డిసిసి), డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ (డిఎల్‌ఆర్‌సి) సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలురకాల ఋణ లక్ష్యాలు, సాధించిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధులతో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలకు సంబంధించి లబ్దిదారులకు బ్యాంకర్లు విరివిగా రుణాలు మంజూరు చేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలన్నారు. ముఖ్యంగా కౌలు రైతులకు రుణాల మంజూరు, పిఎం సూర్య ఘర్ పథకస్త్ర లబ్దిదారులకు రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లా క్రెడిట్ ప్లాన్ లక్ష్యం రూ.25,045.91 కోట్ల గా నిర్ణయించామని, ఈ లక్ష్య సాధనకు బ్యాంకర్లు వారి వంతు కషి చేయాలన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి జిల్లా క్రెడిట్ ప్లాన్ లక్ష్యం రూ.20,591.18 కోట్లు నిర్ణయించగా, 2025 మార్చి 31వ తేదీ నాటికి 25,444.91 కోట్ల రుణాలు అందచేసి 123.57 ఆర్థిక ప్రగతిని సాధించామన్నారు. 2025-26 ఈ ఆర్థిక సంవత్సరంలో పంట రుణాలకు సంబంధించి ఖరీఫ్‌లో రూ.4197.42 కోట్లు, రబీలో రూ. 6040.00 లక్ష్యం గా నిర్దేశించామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యం మేరకు సిసిఆర్‌సి కార్డ్ ఉన్న ప్రతి కౌలు రైతుకు వారి అర్హత మేరకు రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్, బ్యాంకర్లకు సూచించారు. జిల్లాలో పశు, మత్స్య సంపదను వద్ది చేసేలా రుణాలను అందజేసి, పాడి రైతులను, మత్స్యకారులను ప్రోత్సహించాలని బ్యాంకర్లను కోరారు. జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరం 2024-25లో 32,657 స్వయం సహాయక సంఘాలకు రూ.1671.03 కోట్ల రుణాలు మంజూరు లక్ష్యం కాగా, 2025 మార్చి 31వ తేదీ నాటికి 17,584 స్వయం సహాయక సంఘాలకు రూ.1421.28 కోట్ల రుణాలు మంజూరు చేసి 85.05 శాతం లక్ష్యాన్ని సాధించామన్నారు. మెప్మా ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో 2620 స్వయం సహాయక సంఘాలకు రూ.104.80 కోట్ల రుణాలు మంజూరు లక్ష్యం కాగా, 2025 మార్చి 31వ తేదీ నాటికి 4255 స్వయం సహాయక సంఘాలకు 681.85 కోట్ల రూపాయలు మంజూరు చేశామన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అందుకు సంబంధించి అర్హత పొందిన లబ్దిదారులకు నిర్దేశించిన లక్ష్యం మేరకు రుణాలు అందించాలని బ్యాంకు అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాలపై క్షేత్ర స్థాయిలో విస్తతంగా ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమాల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులను భాగస్వాములను చేయాలని కలెక్టర్ సూచించారు. ఆర్థిక మంత్రిత్వ శాఖ మార్గదర్శకాలు ప్రకారం 5,000 మందికి పైగా జనాభా కలిగి, బ్యాంకింగ్ సౌకర్యం లేని దర్శి మండలంలోని పాతకామూరు, పుల్లలచెరువు మండలంలోని ముటుకుల, యర్రగొండపాలెం మండలం లోని వెంకటాద్రిపాలెం గ్రామాలను గుర్తించిందని, ఈ గ్రామాల్లో వీలైనంత త్వరగా బ్యాంకు శాఖలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎల్‌డిఎం ను ఆదేశించారు. అనంతరం 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జిల్లా క్రెడిట్ ప్లాన్ పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో లీడ్ జిల్లా మేనేజర్ రమేష్, డిఆర్‌డిఏ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్లు నారాయణ, పి. శ్రీహరి , వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య శాఖ అధికారులు డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, డాక్టర్ బి.రవి, శ్రీనివాస రావు, పరిశ్రమల శాఖ జిఎం శ్రీనివాస రావు, ఎస్.సి కార్పోరేషన్ ఈడి అర్జున నాయక్, ఎపిసిపిడిసిఎల్ ఎస్ఈ కె. వెంకటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, అన్ని జిల్లా బ్యాంకు కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.